సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 18 జనవరి 2025 | పేజీలు 12

## ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న
# ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్..



**రామగిరి మేజర్ న్యూస్:**
ప్రకృతిలో ఆస్వాదించడం ప్రతి ఒక్కరికి ఎంతో ఇష్టం. నిత్యం ప్రజలతో మమేక మైతు ప్రజల కష్టసుఖాలను పంచుకుంటూ ఎంతో బిజీబిజీగా గడిపే మన ప్రియతమ నేత ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ శుక్రవారం మండలం లోని నసనకోట గంగంపల్లి గ్రామాల మధ్య ఉన్న ప్రాంతంలో పర్యటించారు. తల్లి కొడుకులు ఇద్దరూ ఆప్యాయంగా ప్రకృతిని ఆస్వాదిస్తూ మాట్లాడుకున్నారు. ఈ మహత్తర సన్నివేశం పలువురిని ఆకట్టుకుంది.

## పెళ్లి పీటల మీదే మంగళం

- తమ ఊహలకు అందకపోవడంతో తెగుతున్న బంధాలు
- కోర్టు పోలీస్ స్టేషన్ల చుట్టూ నూతన దంపతులు
- తల్లడిల్లి పోతున్న తల్లిదండ్రులు



# మితి మీరుతున్న విడాకుల ట్రెండ్..!

**ధర్మవరం మేజర్ న్యూస్:**
మాంగల్యం తంతునానేనా మమ జీవన హేతునా అని హిందువులు.. ఖుబుల్ హై అని ముస్లింలు.. నేను ఒప్పుకుంటున్నా అని క్రిస్టియన్లు.. వివాహ బంధంతో ఒకటవుతున్నారు. నిండు నూరేళ్ల జీవితానికి కలిసి అడుగులు వేస్తున్నారు. మత ఏదైనా వివాహ బంధం వల్ల ఎంతో ప్రాధాన్యం ఉంది. అయితే ఇటీవల వివాహ బంధం అపహాస్యమవుతుంది. చిన్నచిన్న కారణాలకే కోర్టు పోలీస్టేషన్ల మెట్లెక్కుతున్నారు. చివరికి విడాకులకు సైతం సిద్ధపడుతున్నారు. పెళ్లి పట్టుమని పది రోజులు కాకముందే కొందరు విడాకులు కోరడం అందరిని ఆందోళనకు గురిచేస్తుంది.

### మాంగళ్యధారణ కు విలువేది..

పెళ్లనే పదానికి ఇటీవల అర్థం లేకుండా పోతోంది. ఆర్భాటంగా పెళ్లి చేసామని మురిసిపోతున్న తల్లిదండ్రులకు ఆ మురిపెమ్ ఎంతో కాలం నిలవడం లేదు. క్షణికా వేశానికి లోనై చిన్నపాటి తప్పులకే నూరేళ్ల జీవిత బంధాన్ని మధ్యలోనే తెంపేసుకుంటున్నారు. ఉమ్మడి అనంత జిల్లాలో చూస్తే ఇక్కడ ఇక్కడ కోర్టులో భారీగా విడాకుల కేసులతో నిండిపోతున్నాయి. ఎక్కడ ఏ పోలీస్ స్టేషన్లో చూసిన భార్యాభర్తల గొడవలే ప్రధానంగా చూస్తున్నాము. అందులో నూతన దంపతుల సంఖ్య అధికంగా ఉంది. 40% పెళ్లిళ్లు పట్టుమని ఏడాది కూడా నిలవడం లేదు. ప్రేమ వివాహమైన పెద్దలు కుదుర్చిన వివాహమైన పెళ్లిళ్ల పేరయ్యల ద్వారా కుదిర్చిన వివాహాలు ఏదైనా సరే కొనసాగడం లేదు. ఇటీవల కొన్ని నెలలుగా జరిగిన వ్యవహారాలు పరిశీలిస్తే ఎన్నో బాధాకరమైన అంశాలు బయటపడుతున్నాయి. తల్లిదండ్రులు అప్పులు చేసి బరువు దించుకుందామనికుంటున్న కలలు కలలుగానే మిగిలిపోతున్నాయి. గతంలో పెద్దలు ఒక పురోహితుడిని పిలిపించుకొని పెళ్లికి ముందు

మిగతా 03



## ప్రతి మూడో శనివారం
# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్..
### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఇకపై ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత జిల్లా హెచ్వోడీలు, మున్సిపాలిటీ కమిషనర్ లు, తహసిల్దార్, ఎంపీడీలతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాల అమలపై అధికారులకు సూచనలు చేశారు. రేపు కడప జిల్లా మైదుకూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ స్థాయి అధికారుల వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సత్ ఫలితాలను ఆశిస్తూ ఈ నెల నుండి వచ్చే 12 నెలల పాటు నెల కొక ఆలోచనలతో 12 మాసాలకు 12 ఆలోచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జనవరి మాసంలో

మిగతా 2లో



# ఇష్టానుసారంగా విధులు

- మధ్యాహ్నానికే ఖాళీ అవుతున్న కార్యాలయం
- పర్యవేక్షణ కరువు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

02

వైద్య పరంగా రాష్ట్రమంతా ఒక లెక్క నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మరో లెక్క. సాధారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయాలు పనిచేస్తాయి. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని కార్యాలయం మాత్రం వైద్యుల వలె తమ విధులను నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటలకు రావడం ఒంటిగంటకు వెళ్ళిపోవడం ఇది వారి దౌర్భాగ్యమైన పరిస్థితి. కనీసం రోగుల మీద అయినా కనికరం లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఇస్తాను సారంగా విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది.

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

### ప్రశ్నించే వారే కరువయ్యారు

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వివిధ విభాగాల వారీగా తప్పనిసరిగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులను నిర్వహించాల్సి ఉంది. దీనికి సంబంధించి నిబంధన కూడా ఉంది. కానీ ఇక్కడ విధులు నిర్వహించే ఉద్యోగులు తమ ఇష్టానుసారంగా విధులు

## మాతృ మరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

04



## 20న ఏక సభ్య కమిషన్ అనంతకు రాక

### జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో ఎస్సీ వర్గీకరణ పై దళిత సంఘాల నుంచి వినతుల స్వీకరణ

### జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజాన్ మిశ్రా నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ ఈనెల 20న అనంతపురంకు రానుందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు డి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20న ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో ఏక సభ్య కమిషన్ జిల్లా అధికార యంత్రాంగం, దళిత సంఘాలు నాయకులతో సమావేశం నిర్వహించి వినతి పత్రాలు స్వీకరిస్తారని ఉప సంచాలకు తెలిపారు. కమిషన్ చైర్మన్ దళిత సంఘాలు నుంచి ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని ఆయన తెలిపారు. కమిషన్ ముఖ్యంగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలలో షెడ్యూల్ కులాల వర్గాల ప్రాతినిథ్యం వినతుల పరిశీలన, షెడ్యూల్ కులాల్లోనే వివిధ ఉపవర్గాల సామాజిక ,ఆర్థిక, రాజకీయ, విద్యా పరంగా వెనుక బాటు కు గురవుతున్న ఉప వర్గాల ఇతరుల పరిశీలన చేస్తారని తెలిపారు. కమిషన్ కు వినతులు, విజ్ఞప్తులు అందించడానికి ఉమ్మడి అనంతపురం జిల్లా కు చెందిన దళితులు, దళిత సంఘాల నాయకులు మాత్రమే వినతి పత్రాలు తగు ధ్రువీకరణ పత్రాలతో కమిషన్ చైర్మన్ కు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలలోపు వినతి పత్రాలు సమర్పించాలని ఉపసంచాలకులు ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

## భర్త చేతిలో భార్య దారుణ హత్య

### - దర్యాప్తు చేపడుతున్న పోలీసులు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణంలోని హేమాద్రి లాడ్జి లో పుష్పావతి అనే మహిళను తన భర్త వెంకటేశ్వర్ రెడ్డి కత్తితో దాడి చేసి శుక్రవారం దారుణంగా హత్య చేశాడు. ఈ హత్య పట్టణంలో కలకలం రేపింది. బంధువుల వివరాల మేరకు వెంకటేశ్వర్ రెడ్డి పుష్పావతి ఇద్దరు భార్యాభర్తలు, ఇద్దరి మధ్య గత కొంతకాలంగా మనస్పర్థలు ఏర్పడ్డాయి. వెంకటేశ్వర్ రెడ్డి రాజీ కోసం రమ్మని పిలిచి తన భార్య పుష్పావతిని కత్తితో దారుణంగా దాడి చేసి హత్య చేశాడు. మృతురాలు పుష్పావతికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## 19న రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ విస్తృత కార్యవర్గ సమావేశం

### రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ విస్తృత కార్యవర్గ సమావేశం కడప జిల్లా పొద్దుటూరు సమీపంలో చాపాడులో ఆదిత్య ఆయుర్వేద గ్రామ్ లో డాక్టర్. జి రవికుమార్ హాస్పిటల్ లో జనవరి 19వ తేదీన, ఆదివారం, ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఆయుష్ డిపార్ట్మెంట్ లో ఉన్న సమస్యలు, ఆయుష్ డాక్టర్ ఐక్యత, రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ గొప్పగా, తిరుగులేని అసోసియేషన్‌గా ఎదగడానికి తీసుకోవలసిన కార్యక్రమాలు, అసోసియేషన్ మెంబర్ షిప్ గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఎంతోమంది సీనియర్ ఆయుష్ సిస్టం డాక్టర్స్ పాల్గొంటున్నారని రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్. రాష్ట్ర అధ్యక్షులు. డాక్టర్ బండారు నాగేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య తెలియజేశారు. ప్రతిష్టాత్మకమైన ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ లోని జిల్లా అధ్యక్షులు, సెక్రటరీలు, జిల్లా ఇన్చార్జిలు, స్టూడెంట్స్ విభాగ కోఆర్డినేటర్లు, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు, రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఇష్టానుసారంగా విధులు

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్వహిస్తున్నారు. ప్రశ్నించే అధికారి కరువు అవడంతో పర్యవేక్షించే అధికారులు కూడా కరువు అవ్వడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ఏకంగా మధ్యాహ్నం ఒంటిగంటకే అక్కడి నుంచి ఎవరికి వారు జారుకుంటున్నారు. అడిగే వరే కరువవడంతో ఇస్తాను సారంగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### వైద్యులతో సమానంగా జారుకుంటున్నారు

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సిన వైద్యులు సమయపాలన పాటించక ఒంటిగంటకే ఎవరంతకు వారు జారుకుంటున్న నేపథ్యంలో వారితో సమానంగా అక్కడి సిబ్బంది కూడా ఎవరికి వారు జారుకుంటున్నారు. ఇటీవల కర్నూలు జిల్లా నుంచి వచ్చిన ఒక రోగికి సంబంధించిన వివరాలు కోసం వారి సమీప బంధువులు ఆసుపత్రికి రాగా ఇప్పుడు వారి నివేదిక అందించేందుకు కాదని రేపు రావాలని సెలవు ఇచ్చారు. సుదూర ప్రాంతాల నుంచి ఎన్నో అవస్థలు పడి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చేరుకుంటున్నా రోగులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎవరికి వారు తమ వ్యవహారంతో ఆసుపత్రి వ్యవహారంలో భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

### పర్యవేక్షణ కరువైంది

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పరిధిలో పర్యవేక్షణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. కంప్యూటర్లు పనిచేయకపోవడం లిఫ్ట్ పనిచేయకపోవడం అక్కడ సర్వసాధారణమైన సమస్యగా మారింది. ఎప్పటికప్పుడు అధికారులు తమ పర్యవేక్షణతో సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అవ్వడంతో ఇలాంటి దుర్భరమైన పరిస్థితి నెలకొంది. వీటికి తోడు అక్కడ పనిచేసే సిబ్బంది అందుబాటులో లేకుండా ప్రతినెల వేలకు వేలు జీతాలను మాత్రం ఎలాంటి ఇబ్బంది లేకుండా తీసుకుంటున్నారు. విధులు మాత్రం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలకు నిర్వహించాల్సి ఉండగా మధ్యాహ్నం ఒంటిగంటకే ఎవరెంతకు వారు జారుకుంటున్నారు. ఆయా ఉద్యోగులు మధ్యాహ్నానికి వెళ్ళిపోతున్న సంఘటనలకు సంబంధించి సిసి ఫుటేజ్ లను పరిశీలిస్తే వారి బండారం బయటపడుతుంది. వైద్యుల్ల లేకపోతే తామేమి చేస్తామంటూ వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి.

### ప్రతి మూడో శనివారం

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్..

▸▸ మొదటి పేజీ తరువాయి

న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ట్ థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో సోర్సు-రిసోర్సు థీమ్ మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్, ప్రమోట్ రీయూజబుల్స్, ఏప్రిల్ లో ఇ-చెక్ థీమ్, మే లో నీరు-మీరు, జూన్ లో బీట్ ది హీట్ థీమ్, జులై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్, ఆగస్టు లో మాన్ సూన్ హైజనిక్ థీమ్, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్, అక్టోబరులో క్లీన్ ఎయిర్, నవంబరులో పెర్సనల్, కమ్యునిటీ హైజిన్ థీమ్, డిశంబరు మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో కమ్యునిటీ ఎంగేజ్ మెంట్ ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు మరియు పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం మరియు పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులను, అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మరియు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కీలక భూమిక పోషించాల్సి ఉందని, అందుకు తగ్గట్టుగా ఆయా శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. పంచాయితీ, మునిసిపాలిటీ వారీగా కార్యకలాపాలు నిర్వహించడానికి, చెత్త కుప్పలను తొలగించడం మరియు మురుగునీటి కాలువల పూడికతీయడం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మీ నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి గౌరవనీయులైన ఎంపీ, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు.

ప్రతి ఇంటిని డోర్ టు డోర్ సందర్శించి ఖచ్చితమైన జియో కోఆర్డినేట్‌లను సంగ్రహించడానికి అందరూ ఎంపీడీవోలు, మున్సిపాలిటీ కమిషనర్లు, అన్ని సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య, డిపిఓ సమత, డిఆర్డిఏ పిడి నరసయ్య, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, కోపరేట్ అధికారి కృష్ణ నాయక్, జిల్లాలోని అన్ని శాఖల హెచ్ఓడి లు పాల్గొన్నారు.

## పట్టపగలు ద్విచక్ర వాహనం అపహరణ

**పామిడి మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద నిలిపిన ద్విచక్ర వాహనాన్ని శుక్రవారం పట్టపగలు అపహరణకు గురైంది. బాధితుని వివరాల మేరకు... మండలంలోని ఓబుళాపురం గ్రామానికి చెందిన సాదక్వలి శుక్రవారం కొత్త బస్టాండ్ వద్ద టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని నిలిపి నమాజ్కు వెళ్లాడు. మసీదు నుంచి తిరిగి వచ్చి చూసేస రికి తన ద్విచక్ర వాహనం కనిపించలేదు. దీంతో పామిడి పోలీసు స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

**కూల్డ్రింక్ షాపులో చోరీ :** పామిడి పట్టణంలోని 44వ జాతీయ రహదారి కూల్డ్రింక్ షాపులో గురువారం రాత్రి చోరీ జరిగింది. బాధితుడు వివరాల మేరకు... పట్టణంలోని హనుమాన్ థియే టర్ వీధిలో నివాసం ఉంటున్న నాగమురళి జాతీయ రహదారి పక్కన కూల్డ్రింక్స్ షాపు, టీ కేఫ్ నడుపుతూ జీవనం కొనసాగించేవాడన్నారు. రోజు మాదిరిగానే వ్యా పారం ముగించుకొని షాపు మూసివేసి ఇంటికి వచ్చాడన్నారు. గుర్తుతెలియని దు ండగులు కాళాలు పగులగొట్టి రూ. 80వేలు నగదు, రూ. 10వేలు విలువ గల సిగ రేట్లు, ఓ స్మార్ట్ సెల్ఫోన్ చోరీకి గురైనట్లు బాధితుడు వాపోయాడు. ఈ సంఘటన పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

## రాష్ట్ర ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ రామచంద్రకు ఘన సన్మానం.



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ప్రభుత్వ బాలురఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం ఆర్ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్రను మడకశిరా తాలూకా ఆర్ఈ ఎఫ్ నాయకులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ఈ ఎఫ్ అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ, సంఘం జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతినిత్యం ఆర్ ఈ ఎఫ్ పనిచేస్తుందన్నారు. సమాజంలో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఉద్యోగుల సంక్షేమం కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ఈ ఎఫ్ నాయకులు భూతన్న,మాలింగప్ప, జోగప్ప,మూడ్ల గిరియప్ప,ఈశ్వరప్ప, దేవరాజు, రవికుమార్,నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా విద్యార్థులు పలువురు హైదరాబాదులోని రవీంద్రభారతీ లో శుక్రవారం నిర్వహించిన నృత్య ప్రదర్శనలో అలరించారు. నృత్యాలయ నాట్య కళ వెల్ఫేర్ సొసైటీ, వారు ఏర్పాటుచేసిన 2025 సంక్రాంతి పురస్కారాలలో భాగంగా నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను ధర్మవరానికి చెందిన బాపూ బాలాజీ శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి, గోరంట్ల పెనుగొండ, ధర్మవరం, తదితర ప్రాంతాల విద్యార్థులు ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. ముఖ్యంగా పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్దగల లక్ష్మీనారాయణ కుమార్తెలు, గుర్రంపాటి హెమీష, రితిమ, గోరంట్ల ఉదయ్ కిరణ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కరావులపల్లి గ్రామానికి చెందిన మైలారం జయప్రనిత, తోపాటు 35 మంది విద్యార్థులతోపాటు బాపూ బాలాజీ కుమార్తెలు హర్ష శ్రీ, రామ లాలిత్య లు ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొని సభికులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నృత్యాలయ నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ సిరి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ వీరేష్ యాదవ్ చేతుల మీదుగా వారికి పలువురికి నాట్య మయూరి అవార్డులు, పలువురికి నంది అవార్డులను అందజేశారు. ఈ అవార్డులను సినీ గేయ రచయిత నిర్వాగ్న శర్మ, పలువురు రాజకీయ నాయకుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య, కీర్తనలు, శివుడు ,వినాయకుడి, పాటలకు విద్యార్థులు చేసిన నృత్య రూపకాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## బాలుడి ఆచూకీ తెలపండి



**నార్పల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న అరటి ఆకుల ప్రేమ గోపాల్ కుమారుడు అరటి ఆకుల దినేష్ గురువారం ఉదయం 10:30 కు ఇంటి దగ్గర నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు. దినేష్ ఎవరికైనా కనిపిస్తే ప్రేమ గోపాల్ 9441097261, రాజగోపాల్ 9441123560, సూర్యనారాయణ 9963662073 సెల్ నెంబర్లకు సమాచారం అందించగలరని విజప్తి చేశారు.

# సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

## నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని 50వ డివిజన్ పరిధిలోని సమస్యలు పరిష్కారంపై దృష్టి సారించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం అధికారులను ఆదేశించారు. నగరంలోని 50 వ డివిజన్ పరిధిలో శుక్రవారం మేయర్ మహమ్మద్ వసీం స్థానిక కార్పొరేటర్ గురు శేఖర్ బాబుతో కలసి పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పారిశుధ్య సమస్యలు, రోడ్లు పై గుంతలు ఉండటం, కాలువలు లేకపోవడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ శేఖర్ బాబు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ వెంటనే ఆయా ప్రాంతాల్లో పారిశుధ్ధ్య పనులు చేపట్టాలని, డ్రైనేజీలు ఏర్పాటుతోపాటు,రోడ్ లపై గుంతలు పూడ్చేందుకు అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాలని ఆదేశించారు.అనంతరం స్థానికంగా అనారోగ్యంతో బాధపడుతున్న కార్పొరేటర్ ముని శేఖర్ తండ్రిని, వైసీపీ నాయకులు రఫీలను వారి ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య సమస్యలు అడిగి



తెలుసుకున్నారు.మేయర్ వెంట కార్పొరేటర్ కమల్ భూషణ్ ,ఈఈ రాధా కృష్ణ,డిఈ నరసింహులు,ఏఈ రాజశేఖర్ రెడ్డి,ఎంహెచ్ఓవిష్ణుమూర్తి, వైసీపీ నాయకులు నాయకులు కాకర్ల శీనా తోపాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మితి మీరుతున్న విడాకుల ట్రెండ్..!

▸▸ మొదటి పేజీ తరువాయి

లగ్న తాంబూలాలు రాసుకునేవారు .ఈ లగ్న తాంబూలాల పత్రాలను వధువు వరుడు తల్లిదండ్రులకు అందజేసి వివాహ తంతుకు సిద్ధమయ్యేవారు. ఇప్పుడు ఆ సాంప్రదాయమే మరుగున పడిపోయింది పెళ్లి కంటే ఘనంగా నిశ్చితార్థం పేరుతో అత్యంత ఆర్భాటంగా నిర్వహిస్తున్నారు.

### చదువుకున్న వారిలోనే ఆ ప్రభావం..

గత 6 నెలలను పరిగణలోకి తీసుకుంటే ధర్మవరం అనంతపురం కదిరి హిందూపురం తదితర ప్రాంతాలలో నిశ్చితార్థంలోనే వివాహ తంతుకు బ్రేకు పడిన సందర్భాలు లేకపోలేదు. వాళ్ళ అభిరుచులు ఆలోచనలకు తగ్గట్టుగా ఉండకపోవడంతోనే నిశ్చితార్థ వేడుకలలోనే లేదా ఆ కార్యక్రమం పూర్తయిన వివాహ వేడుకలకు ముందే ఈ సంబంధం మాకొద్దు అనే వ్యవహారాలు 10% పైగా ఉన్నాయనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.
కొన్ని పెళ్లిళ్లు పెళ్లి పీటల మీదే ఈ సంబంధం మాకొద్దు అని అక్కడికక్కడే పెళ్లిని రద్దు చేసుకొని వెళ్లిపోయిన వారు అనేకమంది ఉన్నారు. కొందరు అతి కష్టం మీద పెళ్లి చేసుకున్న వారం రోజులనే మాకొద్దు ఆ సంబంధమని ఇరువర్గాలు బంధువులతో పోలీస్ స్టేషన్ల వరకు వెళ్లి మంగళసూత్రాన్ని సైతం తెంపేసి పెట్టిన పెళ్లి ఖర్చుల సైతం పంచాయతీ నిర్వహించి సెరిసగం వేసుకుని వదులుకుంటున్న సంబంధాలు అనేకంగా చూస్తున్నాం. ఈ విధంగా కొన్ని నెలలకే సంసారాన్ని కొనసాగించి వధువు వరుడు ఒకరిపై ఒకరికున్న ఆలోచనలు నచ్చకను ఇంకొందరు తమ అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయని విడాకుల కోసం కోర్టుకెక్కుతున్నారు. ఈ విధంగా విడాకుల కోసం యువతీ యువకులు కోర్టులు పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతుండడంతో ఆ బాధలను భరించలేక వారి తల్లిదండ్రులు పడుతున్న బాధ ఆవేదన అంత ఇంత కాదు. చిన్న చిన్న గొడవలకే విడాకులు తీసుకోవడం ఎక్కువగా ఉన్నత చదువులు చదివిన వారే ఎక్కువగా ఉండడం విశేషం.

### సోషల్ మీడియా పెరిగిపోవడం వల్లేనా..

## పెళ్లి పీటల మీదే తెగిపోతున్న బంధాలు..

**అంజన్ రెడ్డి హైకోర్టు న్యాయవాది**



పెళ్లి పీటల మీదే పెళ్లిళ్లు పటాపంచలు అవుతున్నాయి. పెళ్ళైన కొద్ది రోజులకే తమకు ఈ సంబంధం వద్దని కోర్టు మెట్లెక్కుతున్నారు. పట్టుమని పెళ్ళైన పది రోజులకే మాకు ఈ సంబంధం వద్దనే పరిస్థితి ఏర్పడింది. అందుకు బలమయిన కారణాలు కూడా ఉండవు. వారు అనుకొన్న కోరికలకు అనుగుణంగా వధువు వరుడు లేకపోవడమే. దీంతో వధూవరుల తో పాటు వారి తల్లి తండ్రులు బంధువులు పడరాని బాధలు పడుతూ అప్పుల పాలవుతున్నారు.

సోషల్ మీడియా ప్రభావం విపరీతంగా పెరిగి పోవడం ద్వారా జరిగే దుష్పరిణామాల వల్లే విడాకులకు దారితీస్తోందని ఓ సైకాలజిస్ట్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ సైకాలజిస్ట్ మాటల్లో చెప్పాలంటే పెళ్లికి ముందు అమ్మాయిలు అబ్బాయిలు పెట్టుకున్న అంచనాలు పెళ్లి తర్వాత నెరవేరకపోవడమే విడాకులకు ముఖ్య కారణంగా చెప్పుకొస్తున్నారు. నేటి యువత సోషల్ మీడియా ప్రపంచంలో వ్యవహరిస్తూ నిజమైన జీవితానికి అలవాటు పడకపోవడంతో విడాకులకు కారణమవుతోందని పేర్కొంటున్నారు. ఇటీవల ఒక వరుడు తల్లిదండ్రులు తమ బంధువుల దగ్గరికి వెళ్లి తమ అబ్బాయికి వివాహం నిశ్చయం చేసామని ముందుగా నిశ్చితార్థం చేయాలన్నప్పుడు బంధువులంతా ఆ నిశ్చితార్థ తంతు వద్దనే వద్దని చెప్పి ఆపి వేయించారట కారణం అడిగితే లక్షలు ఖర్చు చేసి ఈ ఆర్బాటకు నిశ్చితార్థాలు పెళ్లిళ్లు కట్నాలు అప్పులు చేసి నిర్వహిస్తే తీరా విడాకుల పేరిట సంబంధాలు చెడిపోతున్న అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారంటే పెళ్లిళ్ల పట్ల పెద్దలు ఏమాత్రం నమ్మకముందు అట్టే తెలిసిపోతోంది .దీంతో పెళ్లికే సిద్ధమై ఆర్భాటాలకు వెళ్లకుండా గతంలో జరుగుతున్నట్లు సాంప్రదాయ బద్ధంగా పెళ్లిని నిరాడంబరంగా చేద్దామని అనుకునే పరిస్థితి నేడు నెలకొంది. సాంప్రదాయాల ప్రకారం పెళ్లిళ్లు విశిష్టతను తెలుసుకొని ముందుకు సాగకపోతే ఈ పెళ్లిళ్లకే అర్థం లేకుండా పోతుంది.

## విడాకులకు ప్రధాన కారణం సోషల్ మీడియా ప్రభావం..

**కైప ద్వారకానాథ్ శర్మ**
**పురోహితుడు**

పాశ్చాత్య దేశాల్లో జరుగుతున్న వ్యవహారాలు సోషల్ మీడియా తప్పుడు విధానాల వల్ల విడాకుల ట్రెండు ప్యాషన్ గా నడుస్తోంది. పెళ్లి జరిగిన కొద్ది రోజులకే కొన్ని పెళ్లి పీటల మీదనే అనేక పెళ్లిళ్లు నిలిచిపోతున్నాయి .ఆర్భాటాలకు విలువనిస్తున్నారే గాని మాంగళ్య ధారణ వాటి పవిత్రతకు విలువ ఇవ్వడం లేదు. స్వయంగా జీవించే ఆర్థిక స్థోమత పెరగడం కూడా విడాకులకు హేతువవుతోంది.

# ఘనంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ నాగల్లి రాజు జన్మదిన వేడుకలు

## అభిమానులతో కిక్కరిసిన హీరేహాళ్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి వెంకటేశప్ప ( నాగల్లి రాజు ) 68వ జన్మదిన వేడుకలు హీరేహాళ్లో శుక్రవారం ఘనంగా అభిమానులు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను శివమఠంలోని అంగరంగ వైభవంగా అభిమానులు, అనుచరులు నిర్వహించారు. మొదట ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు పాలు,బ్రెడ్లు, పండ్లు, అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బీరుగుడా తిప్పేస్వామి, గంటా వెంకటేశులు,నాయకులు సెట్రి విజయ్, అంగడి రాజశేఖర్, సోమలాపురం శంకర్, హెుస గుడ్డం, వన్నూరు స్వామి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నింబగల్లులో కుష్టు వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి నివారణకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్ తెలిపారు. శుక్రవారం పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నింబగల్లులో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పివి అనికేత్ మాట్లాడుతూ 2025 జనవరి 20 నుంచి ఫిబ్రవరి 2 వరకు కుష్టి వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి పిలుపునిచ్చారు. ఆరోగ్య విద్యా బోధకులు యు వెంకటరమణ మాట్లాడుతూ పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్టు వ్యాధి బాధితులను గుర్తించేందుకు 21 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో ఒక ఆశ తో పాటు ఒక మగ వాలంటీర్ పాల్గొంటారని అన్నారు. ఈ బృందంలోని సభ్యులు ప్రతి ఇంటిని సందర్శించి ఆ గృహంలో ఉన్నటువంటి వ్యక్తులను పరీక్షించి ఒకవేళ కుష్టు వ్యాధి లక్షణాలు కలిగిన వ్యక్తులను గుర్తించి, వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపడం జరుగుతుందని చెప్పారు. ఆరోగ్య విద్యా బోధకులు మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఒక బ్యాక్టీరియా వల్ల వస్తుందని, వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉండటం వలన వస్తుందని అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి లక్షణాలను వివరించారు. చర్మంపై పాలిపోయిన లేదా రాగి వర్ణంలో ఉన్నటువంటి స్పర్శ లేని మచ్చలు, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం, ముఖమంతా నూనె రాసినట్టు ఉండడం, ముక్కు అనిగి ఉండడం, ముఖము లేదా చెవులపై చిన్న చిన్న బుడిపెలు లాంటి నిర్మాణాలు కలిగి ఉండడం, శరీరంపై మానని గాయాలు కనిపించడం, చెప్పులు సరిగా ధరించలేకపోవడం, రిస్ట్ డ్రాప్ ఉండటం, కనురెప్పలు మూయలేకపోవడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే కుష్టి వ్యాధిగా నిర్ధారించవచ్చని తెలిపారు. సమాజంలో కుష్టు వ్యాధిగ్రస్తులను దూరంగా ఉంచడం, ముందు జన్మలో పాపం చేసిన వాళ్లకి కుష్టు వ్యాధి సోకుతుందని మూఢనమ్మకాలు, అపోహలు ఉండడం సరికాదని దేశానిర్దేశం చేశారు. ఈ వ్యాధికి మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా లభిస్తాయని, క్రమం తప్పకుండా మందులు మింగినట్టయితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని సూచించారు. వ్యాధిని తొందరగా గుర్తించినట్లయితే అంగవైకల్యం ఏర్పడకుండా చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, ఆరోగ్య సహాయకులు ఎం ప్రసాదరావు, ఏఎన్ఎం నాగమ్మ, ఎంఎల్హెచ్పి మౌనిక, ఆశా కార్యకర్తలు ఉమాదేవి, శాంత కుమారి పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని టి.న్.న్.టి. యు.సి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్ నాయుడు కోరారు. శుక్రవారం స్థానిక జేసీ నాగలక్ష్మమ్మ కాలనీలో (ఆర్.డి.టి కాలనీ) ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చొరవతో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఇటీవల కాలనీలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించినప్పుడు కాలనీలో కాలువలు, పరిశుద్యం తదితర వాటి గురించి విచారించారు. ఇంటింటా చెత్త సేకరణ చేపట్టాలని, ఆ ప్రకారం ప్లానింగ్ చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకి సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో కాలనీకి చెత్త సేకరణకి ఆటో ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం రెండురోజులుకి ఒక సారి ఇంటింటా చెత్తను తీసుకెళ్తారని, తర్వాత అవసరం మేరకు అధికారులతో చర్చించి రోజు మార్చి రోజు చెత్త సేకరణ జరిగేలా చూస్తామన్నారు. ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వీధి లైట్లు ఏర్పాటు చేయించడం, చెత్త సేకరణ జరిగేలా చేయించడం, తమ కాలనీలో నెలకొన్న సమస్యను వెంటనే పరిష్కరించినందుకు కాలనీవాసులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారన్నారు.

# మహిళలు స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలి

**- డీఆర్డీఏ పీడీ బీ ఈశ్వరయ్య**



**పామిడి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని స్వయం సహాయక సంఘ సభ్యులు, మహిళలు స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలని డీఆర్డీఏ పీడీ బీ ఈశ్వరయ్య పేర్కొన్నారు. మండలంలోని ఓబుళాపురం గ్రామంలో శుక్రవారం స్వయం సహాయక సంఘ సభ్యులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా సంఘాల నిర్వహణ, జీవనోపాధి, పుస్తక నిర్వహణ, ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్, బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి, కమ్యూనిటీ ఎన్వెస్ట్మెంట్ ఫండ్స్, బాల్య వివాహాలు అంశాలుపై అవగాహన కల్పించారు. ప్రతి సభ్యురాలు సుస్థిరమైన జీవ నోపాధులు ఏర్పాటు చేసుకొని ఆదాయంను పెంపొందించుకోవాలన్నారు. క్రమతప్పకుండా రుణానికి చెందిన నెలవారీ కంతులను చెల్లించాలన్నారు. ప్రతి సభ్యురాలు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకొని పరిశుభ్రత పాటించాలన్నారు. మహి ళలు జీవనోపాధిగా ఏర్పాటు చేసుకున్న కుట్టుమిషన్లను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో డీఆర్డీఏ డీపీఎం బీ గంగాధర్, ఏపీఎం బీ నల్లప్ప, సీసీ రంగనాయకులు, ఆనిమేటర్ వెంకటేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**Document Missing**

**Y.VENKATLAKSHMI** Document no : **5753/2005**
This land original document has been missing if have found any very please contact Advocate **C.BABU PRASAD** Anantpur court road
Contact no **+91 85229 97123**



## సైనిక సంక్షేమ శాఖ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్

**అనంతపురము, మేజర్ న్యూస్:** సైనిక సంక్షేమ శాఖ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ రెవెన్యూ భవన్ లో జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి. ఆవిష్కరించారు. రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ రూపొందించిన నూతన క్యాలెండర్ జనవరి మాసపు పేజీలో ఉమ్మడి అనంతపురము జిల్లా నుండి మన దేశ సరిహద్దుల్లో సైనిక విధులను నిర్వహిస్తూ మాతృ భూమి రక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన సైనికుల ఫోటోలను వారి పేర్లు వివరాలతో ముద్రించిన అంశాన్ని జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప జిల్లా కలెక్టర్ డా . వినోద్ కుమార్ కు వివరించి క్యాలెండర్ ను అందించగా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి. వినూత్న , జిల్లా రెవెన్యూ అధికారి మాలోల , పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం

### పట్టణంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని కాలనీల ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరి చేరవని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. ఎంపీడీవో రవి ప్రసాద్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది పట్టణంలోని పలు కాలనీలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి పర్యవేక్షణలో వైద్య ఆరోగ్య సిబ్బంది పంచాయతీ పరిధిలోని పలు కాలనీలను సందర్శించి పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపట్టారు. డెంగీ మలేరియా కు కారణమైన దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. మురికి కాలువల వద్ద దోమల నివారణకు క్రిమిసంహారిక మందులను పిచికారి చేయించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేసి, అవసరం ఉన్న చోట పొడి సున్నం చల్లారు. జ్వరాలు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. పట్టణంలోని ఐదు సచివాలయాల సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జాతీయ కీటక జనిత కార్యక్రమ కరపత్రాలను మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సచివాలయాల పరిధిలో సిబ్బంది ప్రతి ఇంటికి తిరిగి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అనుభవపూర్వకమైన మ్యూజిక్ ఫెస్టివల్..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఇంతకు ముందు రెండు ఎడిషన్స్ యొక్క సంచలనాత్మక విజయంతో, సీగ్రమ్ రాయల్ స్టాగ్ అనుభవపూర్వకమైన మ్యూజిక్ ఫెస్టివల్, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ను మళ్లీ వాపసు తెచ్చింది. ఈ ఉత్సవం బాలీవుడ్ మరియు హిప్-హాప్ మ్యూజిక్ యొక్క విభిన్నమైన శైలులు రెండిటిని సంబరం చేస్తుంది. లివింగ్ ఇట్ లార్జ్ లీ సిద్ధాంతానికి చిహ్నంగా కొత్త బీట్స్, సహజమైన సౌండ్ స్కేప్ తో, ఈ ఏడాది శ్రేణిలో ప్రముఖ కళాకారులైన అర్మాన్ మాలిక్, అమిత్ త్రివేది, నీతి మోహన్, నిఖిత గాంధీ, రఫ్తార్, ఇక్కా, డిజే యోగి ఉన్నారు.

## మాతృ మరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో మాతృ మరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. డెలివరీ సమయంలో కాంప్లికేటెడ్ రిఫరల్ కేసుల వల్ల మరణాలు సంభవించే అవకాశం ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా ముందస్తు వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ, మండల స్థాయిలోని చిన్న ఆసుపత్రుల నుండి పెద్ద ఆసుపత్రులకు వెళ్లే సమయంలో వారికి ముందస్తు సమాచారాన్ని అందించి తక్షణమే వైద్యం అందించే విధంగా ఏర్పాట్లు చేసుకుని, తరువాత రోగులను వైద్య సిబ్బందితో కూడిన అంబులెన్స్ లో తరలించే విధంగా చూడాలన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో శుక్రవారం జిల్లాస్థాయి మాతా శిశు మరణాల సమీక్షా సమావేశాన్ని జిల్లా వైద్యా, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ సంవత్సరంలో జరిగిన 4 మాతృ మరణాల కేసులకు సంబంధించి రాయదుర్గంకు చెందిన దేవిరెడ్డి శ్రీగౌరి కేసులో నిపుణులైన వైద్య సిబ్బంది కూడిన కమిటీ ద్వారా విచారణ చేపట్టాలన్నారు. అలాగే మాతృ మరణాల కమిటీలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం ఎస్పిఎం డిపార్ట్మెంట్ నుండి ఒక ప్రొఫెసర్ ను మరియు ఒక పీజీని ఉండేలా చూడాలని, జిల్లాలోని పనిచేయుచున్న వైద్య సిబ్బంది అందరూ ఐజిఓటి (ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్లైన్ ట్రైనింగ్ ) నందు నమోదు చేసుకొని ఆన్లైన్లో ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను పూర్తి చేసి సర్టిఫికెట్ పొందాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న సిబ్బంది అందరూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఇవ్వాలని జిల్లాలో మాత శిశు మరణాలు అరికట్టేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రతి హై రిస్క్ పేషెంట్ ఉమెన్ ను వారి యొక్క ఈడిడి ( ఎస్టిమేటెడ్ డేట్ ఆఫ్ డెలివరీ ) వైద్య సిబ్బంది, ఆశా వర్కర్/ ఏఎన్ఎం, సూపర్వైజర్ వారి డెలివరీకి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి డెలివరీ అయిన తర్వాత వారిని ఇంటికి పంపే వరకు వారి వద్దనే ఉండి వారికి వైద్య సేవలు ఇవ్వాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు కల్పించి జిల్లాలో మాతృ మరణాలు, శిశు మరణాలు అరికట్టుటకు వైద్య సిబ్బంది కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ.బి.దేవి, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి గైనిక్ విభాగ అధికారి డాక్టర్ శంషాద్ బేగం, డిసిహెచ్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ దేవిడ్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యుడు డా.నవీన్ కుమార్, బ్లడ్ బ్యాంక్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డిఐఓ డా.యుగంధర్, వైద్య సిబ్బంది డిఎస్ రాజు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## భూములు ఇచ్చిన రైతులకు రూ.4కోట్ల పరిహారం మంజూరు

### సంబరాలు చేసుకున్న రాకెట్ల గ్రామ రైతులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కూటమి ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తుందని, అందులో భాగంగానే హంద్రీనీవా ఉపకాలువకు భూములు ఇచ్చిన రాకెట్ల గ్రామ రైతులకు రూ.4కోట్ల నిధులు మంజూరు చేసిందని రైతులు నెట్టెం రామ్మోహన్ తమ్మినేని సిసింద్రీ నాయుడు మధుమంచి నరేంద్ర హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన 32 మంది రైతుల నుంచి ప్రభుత్వం ఆమిదాల రాకెట్ల హంద్రీనీవా లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా ఉప కాలువ నిర్మాణానికి భూములు సేకరించింది. గత వైకాపా ప్రభుత్వం పరిహారం మంజూరులో తీవ్రమైన అలసత్వం ప్రదర్శించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రైతులకు పరిహారం మంజూరైనట్లు తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఉపకాలువకు భూములు ఇచ్చిన రైతులు వారి ఖాతాలకు పరిహారం జమ కావడంతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ హంద్రీనీవా ఉపకాలువ నిర్మాణానికి 32మంది రైతులు భూములు కోల్పోయినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో 32మంది రైతులకు రూ.4కోట్ల పరిహారం మంజూరు అయిందని, సంబంధిత నిధులు రైతుల ఖాతాలో జమ చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం మంజూరు చేయడంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు ఎంతగానో శ్రమించారని, వారికి గ్రామ రైతులు ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల గ్రామ రైతులు టి శ్రీనివాసులు, మోదుపల్లి మురళీ, నర్రా రామన్న, క్రాంతి, శివ సుధాకర్, కురువ మంత్రి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఆసుపత్రి సైబర్ నేరగాడు

- సత్యసాయి జిల్లాలోని మండలంలో అరెస్టు చేసిన పోలీసులు
- విచారణ చేస్తున్న వైనం - సూర్య కథనానికి స్పందన




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న సైబర్ నేరాలపై నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించిన నేపథ్యంలో సైబర్ నేరగాడిని అదుపులోకి తీసుకున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది. పేద రోగులపై అమాయకపు మాటలతో వారిని తప్పుదోవ పట్టించి ఏకంగా వేలకు వేలు డబ్బులను కాజేసిన దుండగుడి అంశానికి సంబంధించి నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలతో పోలీసులను ఇటు ఆసుపత్రి వర్గాలను పూర్తి అప్రమత్తం చేసింది. దీంతో ఈ అంశాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వారు నిందితుడి కోసం పకడ్బందీగా గాలింపు చర్యలు చేపట్టారు. అతనిని శ్రీ సత్య సాయి జిల్లాలోని బత్తలపల్లి లో అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలియజేశాయి. అయితే ఈ అంశానికి సంబంధించి అతని వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో వారి విచారణలో తెలియాల్సి ఉంది. పేద అమాయకపు రోగులను బుట్టలో వేసుకొని వేలకు వేలు కాజేస్తున్న ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని రోగులు వారి బంధువులు కోరుతున్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ధ్వంసం

### కాపర్ వైర్ చోరీ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** దొంగతనానికి కాదేది అనర్హం అనే చందంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను సైతం ధ్వంసం చేసి.. అందులోని కాపర్ ను ఎత్తుకెళుతున్నారు దొంగలు. రాయదుర్గం మండల పరిధిలో ఇటీవల ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలు పెచ్చరిల్లాయి. రాయదుర్గం మండలం వేపరాల క్రాస్ లో కొత్తగా నిర్మితమవుతున్న జగనన్న కాలనీ కి విద్యుత్ సరాఫరా కోసం ఆశాఖ అధికారులు 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ అమర్చారు. ఆ కాలనీలో ఎవరూ నివాసం లేక పోవడంతో అక్కడ అమర్చబడిన ట్రాన్స్ ఫార్మర్ ను 15వ తేదీ రాత్రి ధ్వంసం చేసి , అందులో ఉన్న కాపర్ వైరు దొంగలెత్తుకెళ్ళినట్లు స్థానికులు తెలిపారు. అలాగే 74 ఉడేగోళం గ్రామం నుండి పట్టణంలో ని బీటీపీ లే అవుట్ కు వెళ్ళు దారిలో కూడా 25 కేవీ 2 ట్రాన్స్ ఫార్మర్లను కూడా ధ్వంసం చేసి , అందులో ఉన్న కాపర్ ను దొంగలు ఎత్తుకెళ్ళినట్లు సమాచారం. ఈ ఘటనల పై పోలీసులకు పిర్యాదు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు.






# ఆదమరిస్తే ప్రమాదమే!

### కళ్ళు తెరిస్తే కళ్లనిండా వరి పొట్టు

### వాహన చోదకులకు తీవ్ర ఇక్కట్లు

### రైస్ మిల్ వల్ల వాహన చోదకులకు తీవ్ర ఇక్కట్లు

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ధర్మవరం రోడ్డులో ఉన్న రైస్ మిల్ నుండి వచ్చే వ్యర్థాలు (వరి పొట్టు) వల్ల వాహన చోటుకులకు ప్రమాద భరితంగా మారింది. రైస్ మిల్ నుండి వచ్చే వరి పొట్టు తూలి బయటకు రావడం వలన వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు ఈ వరి పొట్టు కారణంగా కళ్ళల్లో ధూళి దుమ్ము పడటంతో ఇబ్బందులు గురవుతున్నారు. కొన్నిసార్లు ద్విచక్ర వాహనదారులు వెళుతుండగా వరి పొట్టు కలలో పడి పక్కన ఉన్న డివైడర్ కు ఢీకొన్న సందర్భాలు ఉన్నాయి. రైస్ మిల్ యజమానులు నిబంధనలు గాలికి వదిలేసి వారి వ్యాపారం వారు చూసుకుంటున్నారు. రైస్ మిల్ నుండి అధిక మొత్తంలో పొట్టు (దూళి)వచ్చి రోడ్డుపై వాహన చోదలకు ఇబ్బందులు గురవుతున్నారు. రోజువారీగా రైస్ మిల్ నుండి వచ్చే పొట్టు ధూళి రోడ్డు మార్గంపై పడి గాలివీచినప్పుడల్లా గాలిలోకి లేచి వస్తోంది దీంతో రోడ్డుపై వెళ్లి వాహనదారులకు కళ్ళల్లో దుమ్ము ధూళి పడి చుట్టుపక్కల ప్రాంతాలు కనిపించకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి.

రైస్ మిల్ ధర్మవరం వెళ్లే ప్రధాని రహదారికి పక్కనే ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకొని ధూళి రహదారిలోకి రాకుండా చూడాలని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నిబంధనలు ప్రకారం రైస్ మిల్ నిర్వహించే విధంగా చేస్తారేమో వేచి చూడాలి.




## బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత : ఆర్డిఓ శర్మ

**కదిరి టౌన్ మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని కదిరి ఆర్డిఓ శర్మ పేర్కొన్నారు. రెవిన్యూ డివిజన్ స్థాయిలో బాల్య వివాహాలు నిరోధక కమిటీ నెలవారి సమావేశములో భాగంగా కదిరి రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ శర్మ అధ్యక్షతన శుక్రవారం తలుపుల, తనకల్లు, నల్లచెరువు, కదిరి, ఎన్.పి కుంట, గాండ్లపెంటకు సంబంధించిన తాసిల్దార్లు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యా మండల విద్యాధికారులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సిడిపిఓ , ఎన్జీవోల తో రివ్యూ మీటింగ్ నిర్వహించడం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బాల్య వివాహ నిరోధక చట్టం 2006, జీవో ఎంఎస్ నెంబర్ 31, అమలు, చట్టంపై అవగా హన కార్యక్రమాలు, బాల్యవివాహాల మూలనకు అన్ని విభాగాలలో అమలు జరుగుతున్న కార్యకలాపాలు మండల, గ్రామస్థాయి సమావేశాల తేదీలు బాల్యవివాహాల నిరోధకతకు భవిష్యత్తులో చేపట్టవలసిన ప్రణాళికలపై వివరించారు. బాల్య వివాహాలపై చట్టపరమైన చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండడంతోపాటు బాల్య వివాహాలపై విస్తృత సాయి ప్రచారాలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు



**కదిరి టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం వద్ద శుక్రవారం రాయల్ పీపుల్స్ ప్రింట్, బలిజి సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహామునకు పూల మాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచం నలుమూలల చాటి చెప్పిన బహుముఖ ప్రజ్ఞాశాలి, హిందూధర్మ పరిరక్షణ కోసం సైన్స్ సైతం అంతు చిక్కని గొప్ప గొప్ప దేవాలయాలను నిర్మించిన చక్రవర్తి , దక్షిణ భారతదేశంలో ఎన్నో చెరువులను , కుంటలను తవ్వించి సాగు త్రాగు నీరు అందించడంతోపాటు విజయ నగర సామ్రాజ్య రారాజు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు కులాలకు ,మతాలకు అతీతంగా స్వర్ణయుగ పరిపాలన అందించిన గొప్ప చక్రవర్తి అటువంటి మహనీయుని చరిత్రని భవిష్యత్ తరాలకు తెలిపే విధంగా పాఠ్య పుస్తకాలల్లో ముద్రించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకృష్ణ దేవరాయల జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్, బలిజ, కాపు, తెలగ, ఒంటరి, మున్నూరుకాపు సంఘాల తరపున ఈ ప్రభుత్వానికి, రాజకీయ నాయకులకు, రాజకీయ పార్టీలకు తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ పీపుల్స్ ఫ్రంట్, కాపు నాడు, కదిరి పట్టణ బలిజ సంఘం,శ్రీ కృష్ణ దేవరాయల బలిజ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా ఉపాధ్యక్షుని సన్మానించిన హ్యూమన్ రైట్స్ చైర్మన్



**తనకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చీకటి మానుపల్లి కి చెందిన బైక విజయభాస్కర్ రెడ్డి వైఎస్ ఆర్ సీపీ జిల్లా ఉపాధ్యక్షు లుగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం తన నివాసంలో ఏపీ, తెలంగాణ స్టేట్స్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా విజిలెన్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి దుస్యాలవ పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విజయభాస్కర్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవముగల వ్యక్తిని గతంలో మండల కన్వీనర్ గా తన సేవలు అందించి పార్టీ అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తూ అందరితోనూ సానుకూలంగా వ్యవహరిస్తూ కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ అభివృద్ధి సహకరించారన్నారు. విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తనను మండల కన్వీనర్ స్థాయి నుండి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిమల్లప్ప,ఎల్ ఐసీ భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం పునరుద్ధరణకు గోనుగుంట్ల.. రూ లక్ష విరాళం



**తాడిమరి,మేజర్ న్యూస్ :** తాడిమరి మండలంలోని నిడిగల్లు గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయ పునరుద్ధరణ కోసం ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోలుగుంట్ల భూషణ్ ఉదారంగా శుక్రవారం నాడు లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ వారికి అందజేయడం జరిగింది. ఈ విరాళం గోనుగుంట్ల భూషణ్ వాళ్ళ నాన్న చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా భూషణ్ మాట్లాడుతూ నిడిగల్లు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పురాతనమైనదని ఈ ఆలయ జీర్ణోద్ధరణ కోసం నిడిగల్లు గ్రామ నివాసిగా తన వంతుగా పు లక్ష రూపాయలు విరాళం అందిస్తున్నామని ఇది మా బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో అభివృద్ధి పనులకు నేనెప్పుడూ ముందుంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాకర్ల చంద్రశేఖర్ ఆదెన్న వరప్రసాద్ రాజశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం గర్భిణులకు అన్నదానం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం రోజు జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ శుక్రవారం రోజు దాదాపు 52 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది. కరణం శ్రీ రమానందన్ తల్లి పేరు మీద గర్భిణిలకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ గారి మిత్రమండలి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యల్లనూరు మండలం తిమ్మంపల్లి



ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధి లోని గొడ్డుమర్రి గ్రామంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ ఆధ్వర్యం లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రాణాంతకమైన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు నుంచి రక్షణ పొందవచ్చునని తెలిపారు. మంచి నీటి తొట్టెలు డ్రమ్ములు ట్యాంకులు లోని నీటిని వారానికి ( శుక్రవారం) ఒకసారి పారపోసి పొడి బట్టతో తుడిచి ఆరబెట్టుకోవాలని సూచించారు. దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడుతూ, ఇంటి కిటికీలకు దోమలు ఇంటిలోపలికి ప్రవేశించకుండా మేస్ ను బిగించుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే సమీపం లోని ఆరోగ్య కేంద్రం కు వెళ్లి చూపించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ లు ఏస్. రాము ఏస్. విజయలక్ష్మి, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి సౌజన్య, , ఆశా కార్యకర్త భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీఐ



**తాడిమరి. మేజర్ న్యూస్ :** తాడిమరి మండల కేంద్రంలో శ్రీ కాశిరెడ్డి నాయన నిత్యాన్నదాన క్షేత్రం సమీపంలో ముస్లింలు ప్రతిష్టాత్మకంగా పెద్దఎత్తున చేపడుతున్న ఇస్తామా జరిగే ప్రదేశంలో సిఐ శ్యామరావు శుక్రవారం నాడు ఎస్సై కృష్ణవేణి తో వెళ్లి బందోబస్తు ఏర్పాట్లు తదితర అంశాల గురించి ముస్లిం సోదరులతో మాట్లాడి చర్చించారు. ఈ సందర్భంగా ఈనెల 19, 20 న జరిగే ఇస్తమాకు తాడిమర్రి గ్రామానికి రాష్ట్రము ఇతర రాష్ట్రాల నుంచి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున వచ్చి పాల్గొంటారని వారికి తగిన ఏర్పాట్లు చేస్తున్న ఇస్లాం ఇస్తమా కమిటీ సభ్యులతో సిఐ శ్యామరావు పలు అంశాల గురించి చర్చించారు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు ఈ కార్యక్రమంలో తాడిమరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 68 ఏళ్ల తర్వాత దుర్గమ్మ జాతరకు సన్నాహాలు

-మూడు గ్రామాల పెద్దలతో

ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సమావేశం



**రామగిరి మేజర్ న్యూస్** 68ఏళ్ల తర్వాత దుర్గమ్మ అమ్మవారి జాతర నిర్వహించేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. రామగిరి మండలం నసనకోట-గంగంపల్లి గ్రామాల మధ్య కొలువై ఉన్న దుర్గమ్మకు 68ఏళ్ల క్రితం జాతర జరిగింది. నసనకోట, గంగంపల్లి, వెంకటాపురం గ్రామస్థులు ఐక్యంగా ఈ జాతర జరుపుకునే వారు. అయితే పలు కారణాలతో జాతర నిర్వహించలేదు. ఈ ఏడాది జాతర నిర్వహించాలని మూడు గ్రామాల ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఇదే విషయాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె శుక్రవారం అమ్మవారి ఆలయం ప్రాంగణంలో మూడు గ్రామాల పెద్దలతో సమావేశం అయ్యారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. జాతర ఈసారి నిర్వహించాల్సిందేనని మూడు గ్రామాల పెద్దలు నిర్ణయించారు. అయితే ఇది ఎలా నిర్వహించాలి.. అమ్మవారి ఆలయం వద్ద ఇది సాధ్యం అవుతుందా వంటి అంశాల గురించి చర్చి ంచారు. మూడు గ్రామాల ప్రజలు పలు అభిప్రాయాలను ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. అందరి అభిప్రాయాలు విన్న తర్వాత జాతర కచ్చితంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ తెలిపారు. అయితే ఎప్పుడు ఎలా అన్నది మరోసారి సమావేశమై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వారు వెల్లడించారు..

# జనరల్, జమిలి అయినా ప్రజలు జగన్ వైపే!!

ఫ్లెక్సీలను చించారు ప్రజల మనసును మార్చగలరా?

మంత్రి సవితమ్మపై మాజీ మంత్రి ఉషశ్రీ ఫైర్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు జనరల్ అయినా జెమిలి అయిన ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారని జగన్ వైపే రాష్ట్ర ప్రజలందరూ ఉన్నారని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు శుక్రవారం చౌడేశ్వరి కళ్యాణ మండపంలో శివనగర్ వార్డ్ కమిటీ ఎన్నికకు ముఖ్యులుగా జిల్లా నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా జగన్మోహన్ రెడ్డిని ఫ్లెక్సీలు చించడం అదేవిధంగా గత రెండు రోజుల ముందు సోమందేపల్లి వైఎస్సార్ సర్కిల్లో తమ నాయకుడి జన్మదినానికి 40అడుగుల ఫ్లెక్సీను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన కట్ అవుట్ ను చూస్తేనే టిడిపి ప్రభుత్వానికి వణుకు పుట్టిందని ఉడందగులు చించారని ఇది ఏమి పద్ధతి అని మంత్రికి ఆయన ఫోటోను చూడగానే భయమెందుకు అర్థం కాలేదని ఫ్లెక్సీలను చించగలగారే తప్ప ప్రజల గుండెల్లో ఆయన ఫోటో ముద్రించుకున్నారని వారి మనసులను చంపగలరా అని సూటిగా ప్రశ్నించారు. అదే కోవాలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కబడ్డీ ఆటలో జగన్ సైకో అనే ప్రారంభించడం జగన్ ను తలుచుకోనిదే ముందుకు వెళ్లాల్సిన పరిస్థితిలో ఈ ప్రభుత్వం వారికి ఏర్పడ్డాయని జగన్మోహన్ రెడ్డిని తలుచుకోకుండా నిద్ర కూడా పట్టదని ఇచ్చిన హామీలను మరచి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాల స్టాంప్ ను పొగుడుకోవాల్సిందేనని మీరు చేతగాని మంత్రిని ఇక్కడ కానీ జగన్మోహన్ రెడ్డి పై లేనిపోని విమర్శలకు పూనుకుంటే ఊరుకునేది లేదంటూ మాజీ మంత్రి ఉషశ్రీ మంత్రి సవితమ్మ పై ఫైర్ అయ్యారు. వార్డ్ కమిటీ అధ్యక్షులుగా ఉపేంద్ర యాదవ్‌కి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం అదేవిధంగా మిగిలిన కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి జగన్మోహన్ రెడ్డిపై తప్పులను వెతుకుతుంటారే తప్ప అభివృద్ధి మరిచి సంక్షేమ పథకాలను అందించడం చేతగాని ప్రభుత్వం అని ప్రజలకు కొద్దికాలంలోనే అర్థమైందని విమర్శించారు.

బూత్ కమిటీలో ఎన్నికైన ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి జగన్ మోహన్ రెడ్డిని అధికారంలోకి తేవడానికి కంకణ బద్దులుగా సైనికులుగా ముందుకు సాగుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి అందించిన పథకాలే ఆయుధాలుగా మలుచుకొని ప్రజల్లోకి కాలర్ ఎగరేసుకుని పోయి ఓటు అడిగే సత్తా ఒక్క వైయస్సార్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రమాకాంత్ రెడ్డి, జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంబాలప్ప, జడ్పిటిసి డిసి అశోక, మండల వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, టౌన్ ఉపాధ్యక్షులు మంజునాథ్, బూత్ కమిటీ అధ్యక్షులు ఉపేంద్ర యాదవ్, సర్పంచులు కిష్టప్ప, అంజి నాయక్, నాయకులు లక్ష్మీనరసప్ప, హిమావలి, కబావలి, గోవింద్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, శ్రీరాములు, ఆదినారాయణ రెడ్డి, నారాయణరెడ్డి, తిప్పన, నరసింహామూర్తి, నరసప్ప, బాబు, రవీందర్ రెడ్డి, మురళి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలి

-ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్న చర్యలు ఎందుకు తీసుకోరు..

-సస్పెండ్ చేసేవరకు దశలవారీగా ఆందోళనలు

-ఏఐఎస్బి పీఎస్ యు డిమాండ్



**ధర్మవరం మేజర్ న్యూస్:** అవినీతి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపిరెడ్డి పల్లి పృథ్వీ , పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలో ఎన్జీ హోమ్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో విద్యార్థి నాయకులు మాట్లాడారు. సత్య సాయి జిల్లా పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపించారు. అవినీతి బాగోతం గురించి ఇప్పటికే పత్రికల్లో వచ్చిందని, పక్క ఆధారాలు, ఫోన్ పే ట్రాన్సాక్షన్స్ చూపుతున్న సత్య సాయి జిల్లా కలెక్టర్, మంత్రి సవితమ్మ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సొంత జిల్లాలోనే బీసీ సంక్షేమ అధికారిని లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడుతుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. విచారణ పేరిట కాలయాపన చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డిడి నిర్మల జ్యోతి పై సస్పెన్షన్ వేటు వేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకునే వరకు ఆందోళనలలో దశలవారీగా కొనసాగిస్తామని పాపిరెడ్డిపల్లి పృథ్వి, మంజుల నరేంద్ర స్పష్టం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నందకిషోర్,మధు,మారుతి, చైతన్య,తదితరులు పాల్గొన్నారు

## నేడు యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి..

-కార్యకర్తలందరూ తరలిరండి..కన్వీనర్ సుధాకర్, మారుతి, శ్రీధర్



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు , యుగ పురుషుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని నేడు జయప్రదం చేయండి అని మండల కన్వీనర్ సుధాకర్ టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు విలేకరుల సమావేశంలో తెలిపారు. వారు మాట్లాడుతూ మన ప్రియతమ నేత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు నేడు మండలంలోని తెదేపా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరు పాల్గొని తారకరామారావుకు ఘనంగా నివాళులర్పించడానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు తెలిపారు.

## క్రీడాకారుడికి అభినందనలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంకు చెందిన గణేశ్ క్రికెట్లో రాణించి జిల్లా జట్టుతరపున పాల్గొని విజేతగా నిలబడటంతో క్రికెట్ మండల అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డేబాలాజీ శుక్రవారం అభినందించారు. గణేశ్ ధర్మవరం ఆర్టీటీ క్రీడామైదానంలో ప్రతి రోజు క్రికెట్ ప్రాక్టీసు చేస్తున్నాడు. ఈనెల 6 నుంచి 12వతేదీ వరకు కడపలో జరిగిన అండర్-12 జిల్లా జట్టు తరపున ప్రాతినిత్యం వహించి జట్టు గెలుపుకు కీలక పాత్రపోషించాడు. దీంతో శు క్రవారం ఉదయం వడ్డేబాలాజీ ధర్మవరం ఆర్టీటీ క్రీడామైదానంలో అభినందిస్తూ షీల్డ్ ను బహుకరించినట్లు క్రికెట్ కోచ్' రాజశేఖర్ తెలిపారు.

## ద్విచక్ర వాహనం చోరీ



**ధర్మవరం మేజర్ న్యూస్:** రోడ్డు ప్రక్కలో ఆపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని అపహరించిన ఘటన పట్టణంలోని సాయినగర్ సమీపంలోని ధర్మవరం-పుట్టపర్తి ప్రధాన రహదారి వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు..ధర్మవరం పట్టణానికి చెందిన మల్లికార్జున సాయినగర్ సమీపంలో ఉన్న ఓ గ్రానైట్ షాపు ప్రక్కలో రోడ్డు ప్రక్కన తన ద్విచక్ర వాహనాన్ని ఉంచాడు. అయితే ద్విచక్ర వాహనానికి తాళం వేయక పోవడంతో ఇది గమనించిన ఓ దుండగుడు వాహనానిన' అపహరించుకుని వెళ్లాడు. అయితే చోరీ జరిగిన విషయం గ్రహించిన మల్లికార్జున పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. చోరీ ఘటన మొత్తం సీసీ కెమెరాలో రికార్డు కావడంతో పుటేజీని తీసుకున్న పోలీసులు దొంగ కోసం గాలింపు చేపట్టారు.

## నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం..



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలో నాయి బ్రాహ్మణుల జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో రామగిరి మండల నాయి బ్రాహ్మణులు పాల్గొ నడం జరిగినది. ఈ సమా వేశంలో రాబోయే రోజులలో ఏ విధంగా ముందుకు పోవాలని సలహాలు , సూచన లను చర్చిం చడం జరిగినది. త్వరలోనే మండల నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరుగు తుందని జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు ఈ. సమావేశానికి కుంటిమిది నగేష్ ,మురళి, శివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీగా వెట్టి కంబాలప్ప



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషనల్ సెక్రటరీ గా హరిజన వెట్టి కంబాలప్ప నియమితులైన సందర్భంగా మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు, నియోజకవర్గం సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్ సోమందేపల్లి పర్యటనలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు ను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, జడ్పిటిసి డిసి అశోక, మండల కన్వీనర్ గజేంద్ర, సర్పంచ్ అంజి నాయక్, ఆదినారాయణ రెడ్డి, ఈశ్వరప్ప, సర్పంచుల సంఘం అధ్యక్షులు ముద్దపకుంట కిష్టప్ప, టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, హిమావలి, ఉపేంద్ర, లక్ష్మీనరసప్ప తదితరులు ఉన్నారు.

## నేడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి

### మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో పౌరాణిక నాటకాలు ప్రదర్శన



**కూడేరు, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనల మేరకు, ఎంఎం హళ్లి తెలుగుదేశం పార్టీ నాయకుల సహాయ సహకారాలతో, స్థానిక కూడేరు మండల పరిధిలోని ఎం ఎం హళ్లి గ్రామం నందు పౌరాణిక నాటకములు ఆణిముత్యాలు ప్రదర్శించబడుతుందని, కూడేరు మండలంలోని పౌరాణిక నాటక కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆణిముత్యములు, పానుపు శీను, చింతామణి, రామాంజనేయ యుద్ధం, సుభద్ర రాయబారం, గయోపాఖ్యానం, సత్య హరిచంద్ర వారణాసి అను ఆణిముత్యముల పౌరాణిక నాటకములు ఎంఎం పల్లి గ్రామం నందు ప్రదర్శన చేయుచున్నారు, అలాగే కమ్మూరు గ్రామం నందు గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భక్త చింతామణి శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి నాట్యమండలి వారిచే శ్రీ సాయి నాట్య కళా సమితి అద్దంకి శ్రీనివాస్ రావు గ్రూప్ వారిచే భక్త చింతామణి నాటకం కమ్మూరు గ్రాము నందు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భక్త చింతామణి నాటక ప్రదర్శన జరుగుతున్నది, ఈ సందర్భంగా ఎంఎం హళ్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పూజారి రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి సినీ రాజకీయాలలో ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయుడని మహానుభావుడు రాజకీయ చరిత్రను తిరగ రాసిన అపర మేధావి అని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కళాకారులు అందరూ ఆహ్వానితులే అని కూడేరు మండల డీలర్ల సంఘం అధ్యక్షులు పూజారి రాజు తెలియజేశారు..

## అనారోగ్యంతో వివాహిత మృతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్న లక్ష్మి (26) అనే వివాహిత అనారోగ్యం కారణంగా గురువారం తుదిశ్వాస విడిచింది. లక్ష్మీ భర్త నాగార్జున కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. విషయం తెలుసుకున్న బత్తలపల్లి మండల తెదేపా నాయకులు తాళ్లూరి సతీష్, బోయపాటి అప్పస్వామి, మాల్యవంతం బాబు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం లక్ష్మికి ఇద్దరు మగ పిల్లలు లక్ష్మీ మృతి పై ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు సూచనలు చేశారు.



## ఘనంగా పంచమి జ్యోతుల మహోత్సవం

**హిందూపురం మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని చౌడేశ్వరి కాలనీలో శుక్రవారం పంచమి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రాలతో శ్రీ చౌడేశ్వరి దేవి మూలవిరాట్ అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశేష భక్తుల నడుమ ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా పంచమి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎంతో ఆనందోత్సవాల నడుమ జరిగిన పంచమి జ్యోతుల మహోత్సవ కార్యక్రమంలో పలువురు భక్తాదు లు పాల్గొని అమ్మవారికి పూజలు గావించి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం తిలకించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాజు, స్థానిక కౌన్సిలర్ రామచంద్ర, గ్రామ పెద్దలు వేణుగోపాల్, భాను ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రికలు విడుదల



**కదిరి టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక వికలాంగుల భవన్ నందు శుక్రవారం ఆర్డిఓ శర్మ, డిఎస్పి శివ నారాయణ స్వామి చేతుల మీద లఘు షార్ట్ ఫిలిమ్స్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా లఘు షార్ట్ ఫిలిమ్స్ చిత్రాల డైరెక్టర్ రషీద్ భాష మాట్లాడుతూ ఏడు సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంత లఘు చిత్ర డైరెక్టర్లకి, హీరోలకి అవార్డు ఇవ్వడం జరుగుతున్నదని ఈ సంవత్సరం కూడా అవార్డులు కొరకు ఈనెల 20వ తేదీ లోపల మాకు మీ లఘు చిత్రాలని వాట్సప్ ద్వారా పంపాలన్నారు. సెలెక్ట్ అయిన వారికి ఫిబ్రవరి 2న బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. లఘు చిత్రాలు షార్ట్ ఫిలిమ్స్ తీయాలని ఔత్సాహికులు యువతీ యువకులు ఉంటే వారికి రెండు రోజులు అనంతపురం విద్యుత్ నగర్ అనంత ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి 50వేల రూపాయలు విలువ గల పనికిరాదు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. కదిరి ఆర్డిఓ, డిఎస్పి మాట్లాడుతూ యువతీ యువకులు మంచి నడవడికలతో మంచి సందేశాత్మకమైనటువంటి చిత్రాల తీయాలని సమాజానికి తోడ్పాటులను వ్యసనాల నుండి దూరం కావాలని ముఖ్యంగా టు వీలర్ ఇతర వాహనాలు వేగం తగ్గించి వెళ్లాలని యువతీ యువకులు మంచి సన్మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ హరిప్రసాద్ ముని కుమార్ ఇర్ఫాన్ లఘు చిత్రాల యాక్టర్ పవన్ జనసేన రవి లఘు చిత్రాల డైరెక్టర్ యాక్టర్లు యాక్టర్స్ రూప్ రియాజ్ షాకీర్ శ్రీనివాసులు వేణు జయరాం నగేష్ వరుణ్ పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్



**కదిరి టౌన్ మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులు, బడుగు బలహీన వర్గాల ప్రజలపై దాడులు చేస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు పై చర్యలు తీసుకోవాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, రాష్ట్ర హోం శాఖ మంత్రికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఇటీవల కడప, శ్రీ సత్యసాయి జిల్లాలలో ఎస్సీ ఎస్టీలపై జరిగిన దాడులు వెంటనే ఆపేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ నాయకులు వేధింపులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు లతోపాటుకొత్త చట్టాలను తీసుకురావాలన్నారు. దళిత ఉద్యోగస్తులపై సోషల్ మీడియా ద్వారా వేధింపులు, ఎస్సీ ఎస్టీ వర్గాల పై దాడులు జరిగితే చూస్తూ ఊరుకోమని వారికి సరియైన రీతిలో బుద్ధి చెప్తామని తెలిపారు. అలాంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీలకు రక్షణ కల్పించాలన్నారు.

### ఆర్అండ్‌బి డిఈగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనం వద్ద శుక్రవారం ఆర్ అండ్‌బి డిఈగా లక్ష్మీనారాయణ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. తొలుతగా ఆయనకు క్లాస్ వన్ కాంట్రాక్టర్ గుండుమల జయప్ప డిఈ లక్ష్మీనారాయణకు శాలువాకప్పి, పూలమాలలు వేసి సన్మానిం చారు. అనంతరం డిఈ లక్ష్మీనారాయణ కు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ లక్ష్మీనారాయణ,.కౌన్సిలర్ ఉమా శంకర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, కాపు రామాంజ నేయులు, ఉమేష్, సోము, రవి, బాలాజీ పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలోకి వలసలు..



**రొళ్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల కాకి పంచాయతీ లక్కప్పనపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపి లో చేరారు పార్టీలోకి చేరిన పలువురికి పసుపు కండువా కప్పి ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసిరెడ్డి,సిద్ధ గంగప్ప,నరసింహారెడ్డి, పాండురంగప్ప, రామకృష్ణ, ఉమేష్, అనిల్ కుమార్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ..



**రొళ్ల మేజర్ న్యూస్:** రొళ్ల అయ్యప్ప స్వామి దేవాలయం నందు నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి మరియు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,మండల కన్వీనర్లు టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో మేక మృతి..



**మడకశిర మేజర్ న్యూస్:** మడకశిర మండలం కళ్ళుమరి గ్రామంలో నివాసముంటున్న రైతు నారాయణప్పకు చెందిన మేకను తన ఇంటి వెనకాల మేత కోసం కట్టేసి ఉంచారు కట్టేసిన మేకపై చిరుత దాడి చేసి మేకను చంపి తిని మిగిలిన కళేబరాన్ని అక్కడే వదిలేసి వెళ్లిందని బాధిత రైతు నారాయణప్ప తెలియజేశారు చిరుత దాడి చేసిన సమాచారాన్ని ఆయన సంబంధిత అటవీశాఖ అధికారులకు తెలియజేశారు.

## గ్రామీణ తపాలా బీమా చేయండి ధీమాగా ఉండండి.



**తాడిమర్రి , మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రజలు తపాలా బీమా చేయడం వల్ల రాబోవు కాలంలో ధీమాగా ఉండవచ్చు నని తాడి మర్రి పోస్ట్ మాస్టర్ బాషా తెలిపారు. శుక్రవారం పోస్టల్ ఎస్పీ. పోస్టల్ ఐపీఓ ఆదేశాల మేరకు తాడిమరి గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పోస్ట్ ఆఫీస్ నుంచి ప్రజ లతో కలిసి మెయిన్ బజార్ మీదుగా బస్టాండ్ చేరుకొని పోషల్ డిపార్ట్మెం ట్ గ్రామీణ ప్రజల కోసం చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. తక్కువ ప్రియంతో ఎక్కువ బోనస్ తీసుకొని భవిష్యత్తులో పాలసీ తీసుకున్న వ్యక్తి మరణిస్తే బోనస్ కలిపి అందజేస్తారన్నారు. కుటుంబ రక్షణకు ఈ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చును అని . మండలంలో ఉన్న 14 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో కూడా ప్రజలు గ్రామీణ తపాలా భీమాను చేయవచ్చునున్నారు. ఈ కార్యక్రమంలో కేశవ రెడ్డి, పోస్టల్ సిబ్బంది లక్ష్మీనారాయణ.అక్కులప్ప. బీపీఎం లు.రన్నర్స్. పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ మృతి



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మధుడి గ్రామానికి చెందిన హనుమంతప్ప( 55) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తన స్వగృహంలో శుక్రవారం మృతి చెందాడు. ఈ సమాచారం అందుకున్న తహసిల్దార్ సుబ్బారావు తన సిబ్బందితో మృతుని స్వగ్రామానికి చేరుకొని హనుమంతప్ప మృతదేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుని భార్య ఓబుల రంగమ్మ కు ప్రభుత్వం తరుపున తక్షణం ఆర్థిక సహాయం కింద రూ. 15వే లు నగదును అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం నింపి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్బారావు ఆర్ ఐ చంద్రశేఖర రావు, వీఆర్వోలు చంద్రమౌళి, నరసింహమూర్తి వీఆర్ఏ రంగనాథప్ప తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను పండుగలా నిర్వహించాలి

- సకాలంలో ఏర్పాట్లన్నీ పకడ్బందీగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి




**అనంతపురము మేజర్ న్యూస్ :** జనవరి 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఈనెల 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు సకాలంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేడుకలను మినిట్ టూ మినిట్ నిర్వహించేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు ఎదురు కాకుండా చూసుకోవాలన్నారు. జిల్లా అధికారులు అంతా ఒక కుటుంబంలా వేడుకలను నిర్వహించాలన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా అనంతరత్న, అనంతశ్రీ, అనంత భూషణ్, అనంత విభూషణ్ లాంటి అవార్డులను కొత్తగా అందించేలా చూడాలని, ఇందుకోసం అసిస్టెంట్ కలెక్టర్ ని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. అలాగే క్యాడర్ వారిగా అవార్డుల కోసం అధికారులను ఎంపిక చేయాలని, ఇందుకు డిఆర్ఓని ఇంచార్జ్ అధికారిగా నియమించామన్నారు. ఈ వేడుకల కోసం ఇన్విటేషన్ కమిటీని ఏర్పాటు చేసి డిప్యూటీ కలెక్టర్ ని ఇంచార్జిగా నియమించాలన్నారు. పెరేడ్ గ్రౌండ్లో జడ్జీలు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల కోసం పెరేడ్ గ్రౌండ్ ని బాగా తయారు చేయాలని, పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అవార్డులు అందించే వారి కోసం సర్టిఫికెట్ ఫైనలైజ్ చేయాలన్నారు. వేడుకల్లో పాల్గొన్న వారికి తాగునీటి సరఫరా చేయాలని, స్నాక్స్ అందించాలని, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గణతంత్ర వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, ఎబివిఎస్బి శ్రీనివాస్, ఎస్డీసి శిరీష, డిపిఎం ఆనంద్, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి సర్వేపై ప్రత్యేక శిక్షణ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని హెల్త్ సెంటర్లోతరిమెల పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శంకర నాయక్ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి సర్వే శిక్షణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 2వ తేదీ వరకు దాదాపు 14 రోజులు జరుగుతుందని తెలియజేశారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు సందర్శించి వ్యాధి సంబంధించిన మచ్చలు,రాగి రంగు మచ్చలు, స్పర్శ లేని మచ్చలు ఎవైనా ఉన్నాయా అని సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ సర్వే ఏఎన్ఎం పర్యవేక్షణలో నిర్వహిస్తామని అన్నారు. శింగనమల హెచ్ డబ్ల్యూసీ ని సెంట్రల్ టీమ్ ఎన్ క్యూఏయస్ జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు వారు సందర్శించినట్లు తెలియజేశారు. హెల్త్ సెంటర్ కి సంబంధించి రికార్డులు పరిశీలించి అందుతున్న సేవలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సవిత, డాక్టర్ అరవింద్ ,డాక్టర్ శంకర్ నాయక్ ,సూపర్వైజర్స్ నాగమ్మ,



అశ్వర్థ నారాయణ, హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి ,ఆరోగ్య కార్యకర్తలు తిరుపాలమ్మ, శైలజ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

- రోడ్డు భద్రతా మాసోత్సవాలపై వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణలో డిటిసి ఎం. వీర్రాజు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత పై వాహనదారులు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని డిటిసి ఎం వీర్రాజు వాలంటీర్లకు, ఎన్జీవో సంస్థల నిర్వాహకులకు, సభ్యులకు సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా ఉప రవాణా శాఖ కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు, వివిధ విభాగాల అధికారులు, ఎన్జీవో సంస్థల సభ్యులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిటీసి వీర్రాజు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డుపై భవనం నడిపే సమయంలో కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, అతివేగంతో వాహనాలు నడపరాదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాల రికార్డులు దగ్గర ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలను నడిపితే రోడ్డు ప్రమాదాలకు మృత్యువాత పడతారని, జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ వాహనాలు నడపాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో గాయపడిన వారిని మొదటి గంటలోపు ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలు కాపాడిన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ సమ రిటన్ చట్టం కింద ప్రభుత్వం ప్రోత్సాహక నగదు అందజేస్తుందని తెలిపారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డుపై చిహ్నాలు ,గుర్తుల పై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ శిక్షణతో రోడ్డు భద్రత వాలంటీర్లకు అవగాహన కలిగించి, తద్వారా విస్తృత స్థాయిలో రోడ్ భద్రతా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, ప్రమాదాలను తగ్గించేందుకు, సమాజంలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఆర్ టి ఓ సురేష్ నాయుడు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, ప్రసాద్ , ఆర్టీసీ రోడ్ సేఫ్టీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంటలోపే తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ : డీఎస్పీ

**పామిడి, మేజర్ న్యూస్ :** పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని అనంతపురం డీఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం పెద్దవడుగూరుకు చెందిన నలుగురు చిన్నారులు తప్పిపో వడంతో గంటలోనే ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. స్థానిక పోలీసు స్టేషన్లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దవడుగూరు ఎస్సీ కాలనీకి చెందిన అంగన్వాడీ టీచర్ విజయశ్రీ తన కుమారుడు చిన్న మహమ్మద్ తబ్రెజ్, కూతుర్లు మమ్మీ, శాన్వి, అదేకాలనీకి చెందిన బాలాజీ, సూరిబాబు, శివరాంతో కలిసి అనంతపురంలోని నేష నల్ పార్కును చూసేందుకు స్కూటీపై బయలుదేరింది. కల్లూరు వద్దకు రాగానే గుత్తి వైపు నుంచి అనంతపురం వైపునకు వెళ్తున్న గుర్తుతెలియని ఓ కారులో మహమ్మద్ తబ్రేజ్, మమ్మీ, బాలాజీ, సూరిబాబును ఎక్కించి అనంతపురంలో వద లమని తన స్కూటీలో వెనకాలే బయలుదేరిందన్నారు. అనంతపురంలో పిల్లలు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ విషయంపై గార్లదిన్నె పోలీసు స్టేషన్కు చేరుకొని నలుగురు పిల్లలు కనిపించడం లేదని ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషకు ఫిర్యాదు చేసింది. దీంతో అనంతపురం డీఎస్పీ వెంకటే శ్వర్లు నగరంలో పిల్లల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పామిడి అంబేద్కర్ కాలనీ వద్ద 44వ జాతీయ రహదారిపై సీఐ యుగంధర్ వాహనాల తనిఖీ చేస్తుండగా ఆటోలో వెళు _న్న చిన్నారులను గుర్తించి పామిడి పోలీసు స్టేష నకు తరలించారు. పిల్లల తల్లిదండ్రులకు సమాచారం చేరవేసి వారికి అప్పగిం చడం జరిగింది. పిల్లల ఆచూకీకి కృషి చేసిన శింగనమల, పామిడి సీఐలు కౌలు ట్లయ్య, యుగంధర్, పామిడి, గార్లదిన్నె ఎస్ఐలు రవి ప్రసాద్, గౌస్ మహమ్మద్బాష, హెడ్ కానిస్టేబుళ్లు ఎంసీ నరసింహులు, ఎం రామాంజనేయులు, కానిస్టే బుళ్లు నాగార్జున, నరేష్, కృష్ణలను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు.





# బాలల సదనంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

**అనాథ శరణాలయం, బాలల సదనం**
**పరిశీలించిన జిల్లా పర్యవేక్షణ కమిటీ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న చిన్నారుల అనాథ శరణాలయాలు, బాలల సదనం నిర్వహణను వాటి నిర్వాహకులు మెరుగుపరుచుకోవాలని జిల్లా పర్యవేక్షణ కమిటీ ప్రతినిధులు కన్వీనర్ ఫరూక్ భాష, కో కన్వీనర్ ఆర్ మంజునాథ్, టీం సభ్యురాలు ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అనాథ శరణాలయాలు, బాలల సదనం ను జిల్లా పర్యవేక్షణ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఇందులో భాగంగా టీం ప్రతినిధులు కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న చిన్నారుల అనాథ శరణాలయాన్ని సందర్శించారు. శరణాలయం పనితీరు, రికార్డుల నిర్వహణ, తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యవేక్షణ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం అనాథ శరణాలయాల రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో జిల్లా పర్యవేక్షణ కమిటీ క్షేత్రస్థాయిలో వాటి పనితీరును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రికార్డులను అనాథ శరణాలయం నిర్వాహకులు మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. పర్యవేక్షణ అనంతరం అనాథ శరణాలయాల పనితీరు, రికార్డుల నిర్వహణ, మౌలిక వసతుల కల్పన తదితర అంశాల తుది నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరివేక్షణ కమిటీ ప్రొటెక్షన్ అధికారి వెంకటేశ్వరి, సంధ్యారాణి పాల్గొన్నారు.

# విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-పోస్టర్ల ఆవిష్కరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా నూజివీడులో ఈనెల 24 ,25 ,26 తేదీలలో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కుల్లాయిస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులను సైద్ధాంతికంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్చిన్నం చేస్తుందనీ, మేం అధికారంలోకి వస్తే ప్రతి బిడ్డకు రూ. 15వేల రూపాయలు ఇస్తామని తెలిపిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విద్యా సంవత్సరం అమలు చేయలేమనీ, రేపు విద్యా సంవత్సరం నుంచి ఇస్తామనీ చెప్పడం విద్యార్థులను, తల్లిదండ్రులను మోసగించడమేనని విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎవరిని అడగాలని ప్రశ్నించారు.

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులు మరియు కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు 10 లక్షలకు పైగా వారి సర్టిఫికెట్లు రాక ఉద్యోగాలకు వెళ్లలేక ఉంటా ఉన్నారనీ, రాష్ట్రవ్యాప్తంగా రూ. 3580 కోట్లు పెండింగ్లో ఉంటే సంక్రాంతి కానుకగా రూ. 788 కోట్లు మాత్రమే ప్రకటిస్తే మిగతా డబ్బులు ఎవరు ప్రశ్నించారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులలో సుదీర్ఘంగా మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులకు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్ నాయక్ ,వంశీ, మంజునాథ్ ,నగర కార్యదర్శి ఉమా మహేష్ ,నగర కోశాధికారి నాని జిల్లా కార్యవర్గ సభ్యులు పవన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-లోగో, పోస్టర్లను ఆవిష్కరణలో**
**సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పిలుపు**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లాలో ఫిబ్రవరి 6,7,8,9 తేదీలలో జరగనున్న ఏఐవైఎఫ్ 22 వ రాష్ట్ర మహాసభలకు జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల లోగో, పోస్టర్లను జాఫర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రెష్ అధ్యక్షతన ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ లు మాట్లాడుతూనిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని, వెనుకబడిన జిల్లాల నిరుద్యోగులకు ఏ ప్రభుత్వం వచ్చిన తీవ్ర అన్యాయం జరుగుతుందని, చదువుకున్న విద్యార్థులకు సరైన ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లేక జిల్లాల నుండి వలసలు పోతున్నారని పేర్కొన్నారు. విద్య ,వైద్యం, ఉపాధి ,భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు గా గుర్తించినా విద్య ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వ్యాపారంగా మారిందని వైద్యం మాఫియా వల్ల అందరికీ అందడంలేదని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదని ఆరోపించారు. నూతన పరిశ్రమలలో యువతకు ఉపాధి, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చేయాలని కోరారు. రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని , ప్రభుత్వా శాఖల్లో ఖాళీ ఉన్నా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలనీ అన్నారు. ఎన్నో పోరాట ఫలితంగా సాధించిన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటికరణ కు వ్యతిరేకంగా మహిళలపై జరుగుతున్న దాడులకు ,వివిధ సామాజిక ,ఆర్థిక రాజకీయ, నూతన పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. కియా పరిశ్రమల్లో 70 శాతం మంది ఉపాధి కల్పనతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ధను,కుల్లాయ్ స్వామి దేవ వంశీ ఏ ఐ వై ఎఫ్ రాయదుర్గం తాలూక అధ్యక్షులు కుమార్ ఉరవకొండ మండల కార్యదర్శి నవీన్ బాబు నాగరాజు మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

## లత్తవరం గ్రామంలో
# పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టండి

**మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లత్తవరం గ్రామపంచాయతీ పరిధిలోని పలు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని, సంబంధిత అధికారులు గ్రామంలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. స్థానిక గ్రామ సచివాలయాన్ని సందర్శించిన మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తల కోదండరామిరెడ్డిని శుక్రవారం మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని, సత్వరమే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. గ్రామంలో పలు కాలనీల్లో మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. మురుగునీటి వ్యవస్థ నిర్మూలనకు మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. దోమల ఉధృతితో గ్రామ ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని, దోమల నియంత్రణకు గ్రామంలో ఫాగింగ్ పనులు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో పారిశుద్ధ్యం పనులతో పాటు దోమల నియంత్రణకు పాగింగ్ పనులు చేపడతామని అధికారులు మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప కు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశిర్ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్ర అత్యంత పవిత్రమైనది

**నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** ఉమ్రాయాత్ర అత్యంత పవిత్రమైనదని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ఆకాంక్షించారు. నగరంలోని చాందిని మసీదులో శుక్రవారం రాత్రి నగరం నుంచి ఉమ్రా యాత్రకు వెళుతున్న వారిని ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి తో కలిసి ప్రత్యేక దువా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యేక దువాను ఆచరించాలన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు, జిల్లాతో పాటు అనంతపురం నగరంలో ప్రజల సౌభాగ్యానికి ప్రత్యేక దువా ను చేయాలని కోరారు. ఉమ్రా యాత్ర అత్యంత పవిత్రంగా ప్రశాంతంగా జరగాలని ఆకాంక్షించారు. కొమురయాత్రకు వెళుతున్న వారిని ఆలింగణం చేసుకొని వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, మదని ఇసాక్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్షా, దాదు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యానికి హాజరైన అహుడ చైర్మన్ టిసి వరుణ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** రాయలసీమ బలిజ మహా సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు శంకరయ్య సోదరుడి కుమారుడు గురుమూర్తి కుమార్తె లేఖ ఓనీ ఫంక్షన్ శుక్రవారం స్థానిక విద్యుత్ కళాభారతిలో ఘనంగా నిర్వహించారు. శంకరయ్య ఆయన కుమారుడు ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షులు మున్నా నగర్ రమేష్ ఆహ్వానం మేరకు అహుడా చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లేఖ ను ఆశీర్వదించారు.





## నీటిలో పడి యువకుడు మృతి

### రెండు రోజుల క్రితం ఇంటి నుంచి కనిపించడం లేదంటూ అదృశ్యం కేసు నమోదు

### హెచ్ ఎల్ సి కెనాల్ లో లభ్యమైన మృతదేహం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని హెచ్ ఎల్ సి కెనాల్ లో నగరానికి చెందిన సాయి శశాంక్ రెడ్డి (29) యువకుడి మృతదేహం లభ్యమయింది. ఈనెల 15వ తేదీన సాయంత్రం నుంచి కనిపించడం లేదని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. రెండు రోజులైనా జాడ కనిపించకపోవడంతో శుక్రవారం ఉదయం నగరంలోని హెచ్ ఎల్ సి కెనాల్ వద్ద జెసిబి తో వెతుకులాట ప్రారంభించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వెతికిన ఎలాంటి ప్రయోజనం కనిపించలేదు. దీంతో పారుతున్న నీటిని కట్టడి చేసి కింది వరకు వెతుకులాట చేశారు. దీంతో శుక్రవారం సాయంత్రం యువకుడి మృతదేహం లభ్యమయింది. అతని మృతదేహం కనీసం గుర్తు పట్టని విధంగా మారిపోవడంతో వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి మృతి పై వారి కుటుంబ సభ్యులు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం

**రాయదుర్గం , మేజర్ న్యూస్:** టీడీపీ వ్యవస్థాపకులు , దివంగత నేత స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నేడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు టీడీపీ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు తెలిపారు. పట్టణంలో బళ్లారి రోడ్డు లో ఉన్న సీతారామాంజినేయ స్వామి కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు , యువత తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరి పోసిన పవన్ కళ్యాణ్‌కు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు..



**మడకశిర మేజర్ న్యూస్:** తెలుగు ప్రజలు అనేక రకాల పోరాటాలు ఆత్మార్పణలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరి పోసే విధంగా కేంద్ర ప్రభుత్వం11.400 కోట్లు ఆర్థిక సాయం ప్రకటించడానికి కూటమి ప్రభుత్వంతో పాటు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సుదీర్ఘ పోరాటం జరిపి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరి పోసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిది మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,లదే ఈ విజయాన్ని సాధించిన ఇరువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మడకశిర నియోజకవర్గం చిరు అండ్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు జనసేన పార్టీ నాయకులు కేఎస్ వెంకటేష్ గుప్తా

## నేడు గ్రామ సభలకు హాజరుకానున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండలం లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నేడు శనివారం పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. పర్యటనలో భాగంగా తాడిపత్రి బొందల దిన్నె గ్రామంల నందు గంటలకు వంగనూరు (కొండుపల్లి) గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభలు లో పాల్గొంటున్నట్లు తెలిపారు. కావున ప్రజలు అందరూ హాజరై తమ సమస్యలు తెలుపవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమానికి తాడిపత్రి మండల అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# ఆసుపత్రి నిర్వహణపై డిఎంఈ తీవ్ర అసంతృప్తి





### కనీస అవగాహన లేకుండా విధులు ఎలా నిర్వహిస్తున్నారు అంటూ మండిపాటు

### ఇష్టం వచ్చినట్లు విధులు కేటాయించడం ఏంటని ప్రశ్న

### తెల్ల మొహం వేసిన ఉన్నతాధికారులు

### అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన వైనం

### వెంటిలేటర్ నిర్వహణ తెలియదని సమాధానం చెప్పిన సిబ్బంది

### వైద్యులు తప్పనిసరిగా తొమ్మిది నుంచి నాలుగు గంటల వరకు విధులు నిర్వహించాల్సిందే

### సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వైద్యులను కేటాయించండి

### తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేసిన డిఎంఈ డి వెంకటేశ్వరరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అడ్మిన్ అడిషనల్ డి ఎం ఈ డాక్టర్ డి వెంకటేశ్వరరావు శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనేక అంశాలను వివిధ వార్డులను ఆయన పరిశీలించారు. రేడియాలజీ విభాగంలో కనీసం హెచ్ ఓ డి కూడా లేకుండా ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఎంసి లో వెంటిలేటర్ ను ఆపరేట్ చేయాలని నర్సును ఆదేశించగా ఆమె తనకు తెలియదని సమాధానం చెప్పింది. కనీస అవగాహన లేకుండా విధులు ఎలా నిర్వహిస్తున్నారు అంటూ ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిర్లక్ష్య ధోరణి మానుకోవాలని హెచ్చరించారు. పీడియాట్రిక్ ఐసీయూలో మల్టీ పారా మానిటర్ లు మొత్తం 26 అందుబాటులో ఉండగా వాటిలో కేవలం 15 మాత్రమే ఉన్నాయని మిగతా 11 ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. దీంతో అక్కడ ఉన్న నర్స్ వాటికి సంబంధించిన వివరాలను తన దగ్గర లేవని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో ఆమెకు మెమో జారీ చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా సిటీ స్కాన్ ఎమ్మారై అల్ట్రా సౌండ్ విభాగంలో కనీసం వైద్యులు లేకపోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వారికి షోకాస్ నోటీసులను జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి నిర్వహణ వ్యవహారం అత్యంత దరిద్రంగా ఉందని దీంతో ఇలాంటి పరిస్థితి నెలకొందని ఆయన అసహనాన్ని వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం తీవ్ర ఇబ్బందికరంగా ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 13 మంది సీఏఎస్ లను కేటాయిస్తే వారు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. వారిలో కేవలం 9 మందినికి మాత్రమే విధులు కేటాయించి మిగతా నలుగురు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఆసుపత్రి నిర్వహణ ఇలాగే సాగుతుందా అంటూ హెచ్చరించారు. ఇస్తాను సారంగా డ్యూటీలు వేయకూడదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా డ్యూటీలను కేటాయించి వారిని వాడుకోవడం తగదని హెచ్చరించారు. ప్రతి ఓపిలో ప్రత్యేకంగా మొబైల్ ను వాడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొత్తం 23 మొబైల్ లను కొనుగోలు చేసి ఆయా విభాగాలకు అందించి ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణ అత్యంత దౌర్భాగ్యం గ ఉందని అక్కడి వైద్యులు అందుబాటులో ఉండడం లేదంటూ అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయని హెచ్చరించారు. కేవలం చుట్టపు చూపుగా వచ్చి వెళ్ళిపోతున్నారని విమర్శలు వస్తున్నాయన్నారు. 8 వారాల లోపు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్యాజువాలిటీని ఏర్పాటు చేయాలన్నారు. దీనికోసం ప్రత్యేకంగా వైద్యులను కేటాయించాలన్నారు. సిబ్బందిని కూడా ఇష్టం వచ్చినట్లు వాడకూడదన్నారు. పీడియాట్రిక్ విభాగాన్ని మొత్తం సూపర్ స్పెషాలిటీకి మార్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆసుపత్రి నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అంశాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయని వీటిని కట్టడి చేయాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ విభాగానికి చెందిన వారిని మాత్రమే ఉన్నతాధికారులుగా నియమించాలని నిబంధనలను తుంగలోకి తొక్కి ఇష్టానుసరంగా ఉన్నతాధికారుల నియామకం చేస్తే సబబు కాదన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బాధ్యతలను సూపర్ స్పెషాలిటీ అర్హత కలిగిన వారికి మాత్రమే అందించాలన్నారు.

### పదిమంది హెడ్ నర్సులను సూపర్ స్పెషాలిటీ కి వేయండి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పదిమంది హెడ్ నర్సులను సూపర్ స్పెషాలిటీకి కేటాయించి వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 ఇద్దరూ ఉండగా వారిలో ఒకరిని అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కేటాయించాలన్నారు. విధుల నిర్వహణ బాధ్యతలు ఇష్టానుసారంగా చేస్తే వాటి భారం రోగులపై పడుతుందని తెలియజేశారు. ఆపరేషన్ థియేటర్లలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తప్పనిసరిగా గైనిక్ జనరల్ మెడిసిన్ ఎమర్జెన్సీ మెడిసిన్ వంటి సేవలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. తప్పనిసరిగా వాటికి సంబంధించిన వైద్యులను అక్కడికి కేటాయించాలన్నారు.

### సమయపాలన పాటించండి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 12 తర్వాత వైద్యులు కనిపించడం లేదని ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయని ప్రతి వైద్యుడు తప్పనిసరిగా 9 గంటల నుంచి నాలుగు గంటల వరకు తప్పనిసరిగా విధులు నిర్వహించాలన్నారు. వీటికి సంబంధించి ఎవరికి ఎలాంటి వెసులుబాటు లేదన్నారు. ఈ సందర్భంగా ఆయన వారితో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి మీ అంతరాత్మను ప్రశ్నించుకోండి కనీసం 9 గంటల నుంచి రెండు గంటల వరకు అయినా విధులు నిర్వహిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. దీంతో ఒక్కరంటే ఒక్కరు కూడా తాము నిర్వహిస్తున్నామని సమాధానాన్ని కూడా చెప్పకుండా నోరు కూడా మెదపకుండా వ్యవహరించారు. కేవలం అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రమే కాదని అసోసియేట్ ప్రొఫెసర్లు కూడా విధులు నిర్వహించాలన్నారు. వారు తాము మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నామని ఇక్కడ పనిచేయమని చెబితే అది కుదరదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాల్సిందేనన్నారు. వారి తీరుపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. కనీసం ఆయన అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం లేకుండా ఒకరి మొఖాలు ఒకరు చూసుకుంటూ కాలాన్ని గడిపేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శోకాస్ నోటీసులను మెమోలను జారీ చేయాలన్నారు. విధులలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.





## మాజీ కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**హైదరబాద్‌లోని సుజనా చౌదరి కార్యాలయంలో మర్యాదపూర్వక భేటి**

**పలు అంశాల గురించి చర్చించుకున్న ఇరువులు నేతలు**

**అనంతపురం అభివృద్ధి పై ఆరా తీసిన ఎమ్మెల్యే సుజునా**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** మాజీ కేంద్ర మంత్రి, విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. శుక్రవారం హైదరాబాద్ లోని సుజనా చౌదరి కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి ఆయనతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో సుజనా పలు అంశాలపై చర్చించారు. మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు కదా.. జిల్లా కేంద్రంలో అభివృద్ధి ఎలా ఉంది.. నేతల సహకారం ఇతరత్రా అంశాల గురించి ఆరా తీశారు. అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని.. ఇంకా కీలకమైన హామీలకు నిధులు రావాల్సి ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. మరోవైపు జిల్లా రాజకీయాల గురించి సుజనా ఆరా తీశారు. కూటమి పార్టీలు ఐక్యంగా ముందుకెళ్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పష్టం చేశారు. కేంద్ర సాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని సుజనా చౌదరి అన్నారు.

## పార్క్‌లో పచ్చని చెట్లు నరికివేత

**పార్కుల వినాశనంలో మున్సిపల్ ఉద్యోగులు**

**చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్**



**రాయదుర్గం,మేజర్ న్యూస్:** వాతావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో మొక్కలు నాటి సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని ఒక వైపు ప్రభుత్వం మరోవైపు అటవీశాఖ అధికారులు ప్రతియేటా ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాలు నిర్వహించి పచ్చదనం వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని సతమతమవుతున్న పట్టణ ప్రజలకు పార్కులు కాస్త ఊరట కలిగిస్తాయి అనడంలో సందేహం లేదు. అలాంటి పార్కుల అభివృద్ధి కి దోహద పడాల్సిన రాయదుర్గం మున్సిపల్ అధికారులు మాత్రం తద్విరుద్ధంగా వ్యవహరించడం పలువిమర్శలకు తావిస్తోంది. కనీసం మొక్కలు నాటించి సంరక్షించక పోయినా .. పరవాలేదు. కాని ఏపుగా పెరిగిన పచ్చని చెట్లపై గొడ్డలి వేటు వేసి, గుట్టు చప్పుడు కాకుండా మాయం చేయడం పై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పచ్చదనం వినాశనానికి పాల్పడుతున్న వారు ఎంతటివారైనా క్షమార్హం కాదంటున్నారు.

రాయదుర్గం పట్టణంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్కు పట్టణ ప్రజలకు కొంతమేర ప్రశాంతత ఇస్తుందనడంలో అతిశయోక్తి లేదు. పార్క్ అభివృద్ధికోసం మున్సిపల్ కమీషనర్ కూడా చర్యలు తీసుకుంటున్నారు. అయితే మున్సిపల్ కార్యాలయంలో ప్రధాన భూమిక పోషిస్తున్న కొందరు అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గుట్టు చప్పుడు కాకుండా ఇటీవల పార్కులోని సుమారు 10 చెట్లను నరికి అమ్ముకున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఏళ్ల తరబడి పెంచిన చెట్లను నిట్టనిలువునా కూల్చడంపై ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఫిట్టర్ జగన్నాథ , కోదండ రాముడు , రజాక్ లు చెట్ల నరికివేత లో ప్రధాన పాత్ర పోషించినట్లు సీపీఎం నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటన పై శుక్రవారం పార్కును సందర్శించినట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున , తాలూకా నాయకులు నాగరాజు , మధు , తిమ్మరాజు , ఆంజనేయులు తెలిపారు. ఏపుగా పెరిగిన 10 పెద్ద ,పెద్ద చెట్లను నరికి సామిల్ లకు అమ్ముకున్నట్లు సమాచారం తెలిసిందన్నారు. చెట్లు నరికిన వారు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని కమీషనర్ కు విన్నవించినట్లు తెలిపారు. నామమాత్రపు చర్యలు కాకుండా విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అలా చేయని పక్షంలో ... వారిని తొలగించేవరకు దశల వారిగా పోరాటం చేస్తామని, జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని వారు హెచ్చరించారు.

## అమినిటీ కార్యదర్శి మృతి పట్ల మేయర్ వసీం సంతాపం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థలో అమినిటీ కార్యదర్శి బాబు మృతి పట్ల మేయర్ మహమ్మద్ వసీం సలీం సంతాపం వ్యక్తం చేశారు. అమినిటీ కార్యదర్శి బాబు బ్రెయిన్ ట్యూమర్ తో శుక్రవారం మృతి చెందారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో అమినిటీ కార్యదర్శి బాబు చిత్ర పటానికి పూలమాలలు వేసి మేయర్ మహమ్మద్ వసీం, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి,కమీషనర్ మల్లికార్జున రెడ్డిలతో కలసి నివాళులర్పించారు. చిన్న వయసు లోనే అకాల మరణం బాధాకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటామని మేయర్ వసీం పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్, అబుసాలేహా, సంపంగి రామాంజినేయులు, శేఖర్ బాబు, వైసీపీ నాయకులు రామచంద్ర, కాకర్ల శీనాతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో వాహనాల తయారీ పరిశ్రమ స్థాపనపై హర్షం

**శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్**

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ స్థాపించడం శుభదాయకమని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాయలసీమలో ఆజాద్ ఇండియా మొబిలిటీ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ స్థాపించడం పట్ల సిపిఐ పార్టీ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సోమందేపల్లి మండలం గుడిపల్లి గ్రామంలో 70.71ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. జిల్లాలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ఆజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్ పరిశ్రమ ద్వారా జిల్లాలో 2,381 మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి అన్నారు. ప్రభుత్వం ఈ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలను ఈ జిల్లా వాసులకే కల్పించాలని కోరుతున్నామన్నారు.

**ఎమ్మెల్యే ఆధ్వర్యంలో**

## స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ దివస్

**రాయదుర్గం ,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అనంతపురం రోడ్డు లో ఆర్టీఓ కార్యాలయ సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడివద్ద శనివారం ఉదయం (నేడు) 10 గంటలకు స్వచ్ఛ ఆంధ్ర ,స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో పాటు మున్సిపల్ ఛైర్ పర్సన్ పొరాళు శిల్ప , వైస్ చేర్మెన్లు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావున మున్సిపల్ కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరానికి తరలిరండి

**- తెదేపా కన్వీనర్ లాలెప్ప**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి నేడు రాయదుర్గం పట్టణం నందు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ వర్ధంతి వేడుకలకు మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప మాట్లాడుతూ నేడు శనివారం రాయదుర్గం పట్టణంలో రక్తదానం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు శనివారం మధ్యాహ్నం 11 గంటలలోపు రాయదుర్గం పట్టణంలోని సీతా రామంజినేయ కళ్యాణ మండపానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి ఇప్పటివరకు తెలుగు ప్రజల్లో గుర్తుండే ఏకైక నాయకుడు రాజకీయం అంటేనే పల్లె ప్రాంతాలకు కూడా తెలియజేసిన ప్రజా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన చూపించిన దారిలోనే మేమంతా నేటికీ నడుస్తున్నామన్నారు. రాయదుర్గం పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పార్టీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## పూర్వ విద్యార్థుల కలయిక

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన బత్తలపల్లి లోని జక్కంపూడి వెంకటేశ్వర బాలుర ఉన్నత పాఠశాల 1999- 2000 చదివిన పదవ తరగతి విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం నిర్వహించారు. సుమారు 120 మంది విద్యార్థులు నాడు పదవ తరగతిలో ఉన్నవారు వందమందికి పైగా ఒక్కటై ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత నాడు విద్యార్థులు గా ఉన్నవారు నేడు వివిధ రంగాల్లో స్థిరపడి ఆత్మీయ కలయకి ద్వారా కలుసుకొని ఒకరి స్మృతులను ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జంపుల నారాయణ స్వామి, బత్తల రవికుమార్, ముళ్ళగూరి చిరంజీవి, రాగే నారాయణస్వామి, రంగా నాయుడు, జాస్తి సురేష్, జంపుల వేణు, బోయపాటి రాము, జంపుల అప్ప స్వామి, బాబా, తదితరులు ఉన్నారు.

## కాపు నాడు నియోజకవర్గం అధ్యక్షుడిని సన్మానించిన నాయకులు



**కదిరి టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీకృష్ణ రాయల జయంతి సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కాపునాడు నియోజకవర్గ అధ్యక్షు డు శివశంకర్ ను శుక్రవారం బలిజ సంఘం నాయకులు దుశ్యాలవ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ నా మీద నమ్మకముతో నాకు ఈ కాపునాడు నియోజవర్గం అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన బలిజ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాపు కుల అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన యానిమేటర్లకు న్యాయం చేయాలి

**- సిఐటియు డిమాండ్**




**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లాలో తొలగించిన యానిమేటర్లకు న్యాయం చేయాలని బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ఐకెపి యానిమేటర్స్ యూనియన్ సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం డిఆర్‌డి ఏ వెలుగు కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఒత్తిడి మేరకు ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న వీఏఓ లను తొలగించి కొత్తవారిని తీసుకోవడం అన్యాయమన్నారు. పెండింగ్ బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. హైకోర్టును బాధితులు ఆశ్రయించిగా పాత వివోల విధులకు ఆటంకం కలిగించరాదని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అధికారులు ఖాతరు చేయడం లేదన్నారు. కొత్తగా నియమితులైన వారికి అధికారులు సహకరిస్తున్నారు. తొలగించిన వివో ఏ లతో స్వయం సహాయక సంఘాలు పుస్తకాలు రాయించుకుంటే ఆయా సంఘాలకు ప్రభుత్వం పథకాలు అందవని అధికారులే ఆయా సంఘాల మహిళ ప్రతినిధులకు చెబుతున్నారన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా తొలగించిన వీఏఓ లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను గౌరవించాలని కోరారు. అనంతరం డిఆర్‌డిఏ పిడి నరసయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకుడు బ్యాళ్ళ అంజి, యానిమేటర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ రంగా నాయక్, కో కన్వీనర్ వెంకటరాముడు, కమిటీ సభ్యులు అశ్విని, సుజాత, మాధవి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతిని
# సస్పెండ్ చేయాలి..

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సొంత జిల్లాలోనే అవినీతి అక్రమ వసూళు**

**ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్న చర్యలు ఎందుకు తీసుకోరు..**

**సస్పెండ్ చేసేవరకు దశలవారీగా ఆందోళనలు..**

**ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అవినీతి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్య సాయి జిల్లా పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపించారు. అవినీతి బాగోతం గురించి ఇప్పటికే పత్రికల్లో వచ్చిందని, పక్క ఆధారాలు, ఫోన్ పే ట్రాన్సాక్షన్స్ చూపుతున్న సత్య సాయి జిల్లా కలెక్టర్, మంత్రి సవితమ్మ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సొంత జిల్లాలోనే బీసీ సంక్షేమ అధికారిని లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడుతుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. విచారణ పేరిట కాలయాపన చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డిడి నిర్మల జ్యోతి పై సస్పెన్షన్ వేటు వేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకునే వరకు ఆందోళనలో దశలవారీగా కొనసాగిస్తామని పాపిరెడ్డిపల్లి పృథ్వి స్పష్టం చేశారు.



## తహశీల్దార్ కార్యాలయంలో
# రీ సర్వేపై ప్రత్యేక సమావేశం

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రీ సర్వే కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తహశీల్దార్ బ్రహ్మయ్య తెలియజేశారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పునీత్, సర్వేయర్ స్టీఫెన్,వీఆర్ఓలు, గ్రామ సర్వేయర్లతో సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్లగొంది గ్రామంలో శనివారం ఉదయం 10 గంటలకు గ్రామ సభ నిర్వహిస్తామని తెలిపారు. రైతులందరు హాజరు కావాలని తహశీల్దార్ రైతులకు విన్నవించారు. పైలట్ ప్రాజెక్టు కింద మట్లగొంది గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 20వతేదీ సోమవారం మట్లగొంది గ్రామంలో సర్వే చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.



# దోషులను అరెస్టు చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం.

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పెనుకొండ మండలం మునిమడుగు గ్రామంలో మహిళపై ఆగాయిత్యం చేసిన దోషులను శిక్షించాలని, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. వెంకట లక్ష్మి అనే మహిళపై దాడి చేసి వివస్త్రకు పాల్పడి , జుట్టు కత్తిరించి , అవమానానికి గురిచేసిన దోషులను తక్షణం అరెస్టు చేయాలని పుట్టపర్తి మండలంపరిది లోని మామిలకుంట క్రాస్ లో జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ మాట్లాడుతూ మహిళ మీద దాడికి బరి తెగించిన దౌర్జన్యపరులను , దోషులను తక్షణం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. నియోజకవర్గం వ్యాప్తంగా మహిళలు మీద దాడులు పెరిగాయని , దాడులు అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. నిందితులు ఎంతటి వారైన శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళా మంత్రి సంఘటన పై స్పందించాలని కోరారు. విచారణ వేగవంతం కోసం మంత్రి పోలీస్ లకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. చట్టం ప్రకారం బాధితురాలుకు రక్షణ కల్పించి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిందితుల అరెస్ట్ ను డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రేపు నిరసనకు పిలుపునిచ్చాము. రెండు రోజులలో గ్రామంలో పర్యటించి బాధితురాలి నిర్ణయం మేరకు ఆర్.డి ఓ కార్యాలయం వద్ద నిరసన చేస్తామని పత్రికా ప్రకటన ద్వారా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేశులు వ్యవసాయ కార్మిక సంఘం మహిళా నాయకురాలు కురువ రమాదేవి, వెంకటేష్, మణి, అనిత, పెద్దక్క, భాగ్యమ్మ, పోతక్క, గౌరమ్మ, చిన్న నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఎమ్మెల్యే శ్రావణికి బిజెపి నాయకుల వినతిపత్రం

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలో పాడి,పంటలను ప్రోత్సహించాలని ఆరు మండల కేంద్రాలలో ఆర్గానిక్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో పాడి, పంటల అభివృద్ధి కోసం ప్రతి మండల కేంద్రంలో ఆర్గానిక్ పెస్టిసైడ్ కేంద్రం ఏర్పాటు చేసి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు. ప్రతి రైతుకు 50 శాతం సబ్సిడీ అందించి పాడిని ప్రోత్సహించాలని కోరారు. ఎరువులు, పేడ వాడటం వలన భూమి సారవంతంగా మారి ఖనిజ లవణాలు పెరిగి పంటలు ఆరోగ్యకరంగా ఉంటాయని అన్నారు. పాడిని ప్రోత్సహించడం వలన ప్యాకెట్ పాలు నిరోధించవచ్చని ప్యాకెట్ పాలు తాగడం వలన వాటిలో కెమికల్ ఉండటం వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతిని జీవితకాలం తగ్గుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె బిజేపి మండల ఉపాధ్యక్షుడు బోయ వెంకటేష్, పుట్లూరు మండల మాజీ ఉపాధ్యక్షులు రామిరెడ్డి నరసింహారెడ్డి, నార్పల మాజీ ఎస్సీ మోర్చ మండలాధ్యక్షుడు జంగం అయ్యప్ప,బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు మండల నాయకులు ఆర్థిక సహాయం



**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని బోరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాబజన్ గత కొద్దికాలంగా తీవ్రమైన అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొన్న మండల టీడీపీ నాయకులు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ సూచనల మేరకు తక్షణమే తమ పార్టీ కార్యకర్త అయినా బాబాజన్ కి 26 వేల రూపాయలు శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోప్రవీణ్ రెడ్డి మహేష్ హనుమయ్య చౌడప్ప నాగభూషణ మారుతి ప్రసాద్ వడ్డే శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేడు "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నేడు శనివారం ఉదయం 10:30గ,, "స్వేచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ సర్కిల్లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరుకావాలని ఆయన తెలిపారు.




## నకిలీ విలేకరులు
# దొరికారు బాబోయ్...

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా నకిలీ విలేకరుల దౌర్జన్య వసూలు సోషల్ మీడియా మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వీరిపై గురిపెట్టిన తాడిపత్రి రూరల్ పోలీసులు ఎట్టకేలకు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వివరాలు లోకి వెళితే ఎర్రగుంట్ల చిన్నబాబు, చిలమకూరు తిమ్మదాసు అని ఇద్దరు వ్యక్తులు పట్టణంలోని కొన్ని డాబాలలో వంట మాస్టర్లుగా పనిచేసేవారు. వీరు తాగుడు వ్యసనాలకు బానిస అవడంతో డాబాలలో ఎక్కడ పని లభించలేదు. ఎలాగైనా విలాసవంతంగా జీవించాలని, డబ్బు సంపాదించి ఎంజాయ్ చేయాలని అతి తెలివి ఉపయోగించారు. హెచ్ఎం టీవీ రిపోర్టర్లు అంటూ ఫేక్ ఐడి కార్డులతో ప్రచారం మొదలుపెట్టారు. గత నాలుగు నెలలుగా గుట్టు చెప్పుడు కాకుండా వీరి వసూళ్లకు అడ్డులే అదుపు లేకుండా పోయింది. పలుచోట్ల సీసీ కెమెరాలకు గత రెండు రోజులుగా గుర్తించారు. ఎట్టకేలకు మండల పరిధిలోని చుక్కలూరు రోడ్డు బొరుగుల ఫ్యాక్టరీలో వసూళ్లకు పాల్పడుతుండగా సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబుకు సమాచారం రావడంతో వెంటనే వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అరెస్ట్ అయిన ముద్దాయిలను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**తాడిపత్రి మేజర్ న్యూస్:** యాడికి పట్టణం లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి క్షేత్రస్థాయిలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా హాస్పిటల్ కాలనీ, చౌడేశ్వరి కాలనీ, చెన్నకేశవ స్వామి కాలనీ, లాలెప్ప కాలనీ, ఎస్సీ కాలనీలకు సంభందించి హాస్పిటల్ కాలనీ రాములు గుడి వద్ద నిర్వహించిన గ్రామ సభలు పాల్గొన్నారు. గ్రామ సభ లో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు, జెసి అనుచరులు అభిమానులు మరియు ప్రజలు పాల్గొన్నారు.